




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 212 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 8 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :212 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 8 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur





# వసూల్ రాజాలు

## ఈ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ప్రయివేట్ వ్యక్తులదే దందా

ఏపిసోడ్ –1

పెన్ పవర్ ఎక్స్‌క్లూజివ్ ప్రత్యేకం

- " అష్టదిగ్గందులు" చేతుల్లో మగ్గిపోతున్న జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్
- పాత రికార్డులు భద్రపరిచే గదిలోకి ప్రయివేటు వ్యక్తులు
- అత్యంత భద్రంగా ఉండాల్సిన ప్రజా ఆస్తుల వివరాలు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో...
- ప్రభుత్వ అధికారులకు ఇచ్చే పాస్‌వర్డ్ సైతం... క్రాక్ చేసిన " అష్టదిగ్గందులు"

**బ్యూరోరిపోర్ట్ పెన్‌పవర్ జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 07:** జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రైవేటు వ్యక్తుల దోపిడీ రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. ఈ ఆఫీసులో గతంలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి, మరో ఏడుగురుతో కలిసి ఒక గ్రూపు ఏర్పాటు చేసుకుంది...ఇదే శాఖలో పనిచెస్తూన్న జిల్లాకు చెందిన ఓ ప్రధాన అధికారికి బంధువు కావడం తో అమె దూకుడుకు అడ్డు అదుపు లెకుండా పొతుంది. దీంతో ఎనిమిది మంది మూకుమ్మడిగా ఏ నిర్ణయం తీసుకుంటే అదే అక్కడ అమలౌతుంది... కాదు కూడదని ఏవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెళితే... ఇక వారి సంగతి అంతే...? ఏన్నో కొర్రీలు పడి చివరకు " అష్టపదులకు " ద్వారా వారు అడిగినంత ఇచ్చి పని కానిచ్చుకోవాల్సిందే..

ఇక అసలు విషయానికి వస్తే... ఇక్కడకు ఏ అధికారి వచ్చిన ముందుగా ఆ అధికారి బలం, బలహీనతలు తెలుసుకుంటారు... అందుకు తగ్గట్టు ఆ అధికారిని వారి ఆధ్వర్యంలోకి తెచ్చుకుంటారు... ఇంకేముంది రాజుగారు తలుచుకుంటే దెబ్బలకు కొదవేముంది... అన్న చంధంగా తమ ఇష్టారీతిన "అష్టపధులు" తమ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నారు. ఒక రిటైర్డ్ ఎంప్లయితో కూడి సుమారు ఎనిమిది మందికి రోజుకి 4,000/- రూపాయల జీతం ఎక్కడి నుండి వస్తుంది అనేది ఒక ప్రశ్న గా మారింది. అయితే రాజ్యం మొత్తం ఈ ప్రైవేటు వ్యక్తుల చేతిలోనే ఉంది. ఎంతో భద్రం గా ఉండవలసిన ప్రజా ఆస్తులు విషయాలు వీరు చేతిలోనే ఉంటాయి. ఎన్నో సంవత్సరాలు గల పాత రికార్డులు భద్రపరిచే రికార్డు రూములోనికి ప్రభుత్వ అధికారులకు తప్ప ఎవరికి అనుమతి లేదు, కాని ఆ రికార్డు రూముల్లో వీరు రోజూ కనిపిస్తూనే ఉంటారు, ఆ రికార్డు ను వారి వ్యక్తిగత ఫోన్ లలో ఫోటోలు తీసి వాటిని బయటకు అధిక సొమ్ములకు అమ్ముకుంటూ ధనర్జనే ద్యేయంగా సాగిపోతున్నారు.. ఒకటేమిటి... మీకేం కావాలిస్తే అది మీ స్మార్ట్ ఫోన్ కి వచ్చేస్తుంది.. ఈసీ, సర్టిఫైడ్ కాపీ, సింగిల్ సెర్చ్, మార్కెట్ వాల్యూలు సర్టిఫికెట్ లు అన్ని క్షణల్లో వీరి ద్వారా ఎక్కువ రేట్లు వసూళ్లు చేసి ఆఫీసు సిబ్బంది ఇస్తున్నట్టు గా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఆఫీసు లో "అష్టపధుల"కు ప్రభుత్వ కంప్యూటర్లు ఇచ్చి వాటి ముందు కూర్చోబెట్టి పని చేయించడంతో ప్రజా ఆస్తులు విషయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఎంతుందో క్లియర్ కట్‌గా కనిపిస్తూనే ఉంది. ఆఫీసులో సీ సీ కెమెరాలు ఉన్న పై అధికారులు వీరి పై ఎందుకు చర్యలు చేపట్టటం లేదు, ప్రైవేటు వ్యక్తులు రికార్డు రూము లో ఫోటో లు తీసి సమాచారం అమ్ముకుంటున్న ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం. ఇక్కడ ప్రతి దస్తావేజుకి ఒక రేటు నిర్ణయించి గుట్టుచప్పుడు కాకుండా ప్రయివెట్ వ్యక్తులు కథ మొత్తం నడుపుతున్నాట్లు సమాచారం! 0.1 నుండి 0.5% వరకు అధిక వసూళ్లు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రతి దస్తావేజు కి ప్రైవేటు వ్యక్తులకు 100/- నుండి 500/- ముట్టజెప్పనిదే ఇక్కడ దస్తావేజు రిజిస్ట్రారు కానీ వైనం నడుస్తుంది.

**ఏపిసోడ్-2 లో**
**అష్టపదుల పేర్లు వారి ఆస్తుల చిట్టాలు, లేఖర్ల భాగోతం, సబ్ రిజిస్ట్రార్ రెండిళ్ల వ్యవహారం..? పెన్‌పవర్ పాఠకులకోసం**

# ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ తప్పనిసరి అని వెల్లడి
- ప్రజలు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయాలని సూచన
- వీలైతే ప్రాణాయామం కూడా చేయాలని పిలుపు




**పెన్ పవర్ డెస్క్:**వైద్యం, ఆరోగ్యం, ఆహారం అంశంపై సీఎం చంద్రబాబు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక వ్యాధులు మన ఆహారపు అలవాట్ల కారణంగానే వస్తుంటాయని వెల్లడించారు. చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అదెలాగో కూడా చంద్రబాబు వివరించారు. "నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఉప్పు నెలకు 600 గ్రాముల మాత్రమే వాడాలి. వంట నూనె కూడా నెలకు 2 లీటర్లు మాత్రమే వాడాలి. చక్కెర కూడా నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. సమతుల్యమైన డైట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా... ఉప్పు, వంట నూనె, చక్కెర తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. ప్రతి రోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా. వీలైతే ప్రాణాయామం చేయాలని పిలుపునిస్తున్నా.

వివరాలు 2లో..

# తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
- లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్
- చావును రాజకీయం చేసేందుకు వస్తున్నాడన్న పరిటాల సునీత



వివరాలు 2లో..

# అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ల కృషి వల్లేనని ఎంపీల వివరణ
- ఏపీ రాజధాని అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటున్న నేతలు
- కూటమి పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని వెల్లడి



వివరాలు 2లో..

# సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

- బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయ నియామకాలను రద్దు చేసిన సుప్రీం
- తనను జైల్లో పెట్టినా సుప్రీం తీర్పును అంగీకరించబోనన్న మమత
- కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని వ్యాఖ్య

వివరాలు 2లో..



# ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే



- వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్
- ఏపీలోని ఆక్వారంగంపైనా ప్రభావం
- ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం

వివరాలు 2లో..

# యువతకు ఉద్యోగాలు ఇవ్వండి



- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ

**పెన్ పవర్ డెస్క్:**బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి

వివరాలు 2లో..

# మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- లిక్కర్ స్కాం వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన మిథున్ రెడ్డి
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశం
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న ధర్మాసనం

వివరాలు 2లో..



# ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- భవిష్యత్తు మొత్తం 'ఏఐ'దే అన్న శ్రీధర్ బాబు
- సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ
- సింగపూర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఆరోగ్యశ్రీని వదిలించుకుంటారా? కూటమి ప్రభుత్వంపై అనుమానాలు

ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. బకాయిలు పేరుకుపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ (ఆరోగ్యశ్రీ) పథకం కింద వైద్యం చేయలేమని నెట్ వర్క్ ఆస్పత్రులు చేతులెత్తేశాయి. దాదాపు రూ.3,500 కోట్లు బకాయి పెట్టడంతో తాము ఆస్పత్రులు నడపలేకపోతున్నామని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. సిబ్బందికి జీతాలు చెల్లించలేపోవడంతోపాటు శస్త్రచికిత్సలకు అవసరమైన సామగ్రిని కొనలేకపోతున్నామని చెబుతోంది. బకాయిలు చెల్లించాలని కూటమి ప్రభుత్వానికి 26 లేఖలు రాసినా దేనికీ స్పందించలేదని, ఈ పరిస్థితుల్లో బంద్ చేయడం తప్ప మరో మార్గం లేదని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు పెరిగిపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ సేవలు నిలిపివేశారు. బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె చేస్తామని గత నెల 7న ప్రభుత్వానికి నెట్ వర్క్ ఆస్పత్రులు లేఖ రాశాయి. కానీ, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ రోజు నుంచి సమ్మె చేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఏపీలో మొత్తం రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోయినట్లు ఆయన చెప్పారు. ఇందులో దాదాపు రూ.2,500 కోట్లు గత వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సినదేనని ఆయన వెల్లడించారు. కనీసం రూ.1,500 కోట్లు అయినా చెల్లించి ఆస్పత్రులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేదని, అందుకే సమ్మెకి దిగినట్లు చెప్పారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో రోగుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతానికి అత్యవసర వైద్యం అందిస్తున్నా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆ సేవలు కొనసాగించలేమని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తేల్చిచెబుతున్నాయి. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆస్పత్రులు నడపలేకపోతున్నామని అంటున్నారు. మందులు, శస్త్రచికిత్స పరికరాల సామగ్రి సరఫరాదారులు కూడా తమకు డెలివరీలను నిలిపివేశారని చెబుతున్నారు. 2025-26 బడ్జెట్ లో ఆరోగ్యశ్రీకి రూ.4 వేల కోట్లు కేటాయించారని, అయితే తమకు పాత బకాయే సుమారు రూ.3,500 కోట్లు ఉందని నెట్ వర్క్ ఆస్పత్రులు వాపోతున్నాయి. కేటాయించిన బడ్జెట్ ప్రకారమైనా తమకు నిధులు సర్దుబాటు చేయాలని వేడుకుంటున్నాయి. అయితే, ప్రైవేటు ఆస్పత్రులు ఎంత ఒత్తిడి చేసినా ప్రభుత్వం స్పందించకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్రం ఆరోగ్యశ్రీని వదిలించుకోవాలని చూస్తుండటమేనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ లో ఆరోగ్యశ్రీని విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ లో తక్కువ ప్యాకేజీ రేట్లు ఉన్నాయని, దాదాపు 1500 వ్యాధులను మాత్రమే కవర్ చేస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ వల్ల రోగులకు అందే వైద్యం నాణ్యత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ప్రభుత్వ తీరుపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైజింగ్ ఏపీ అని పిలుచుకుంటూ పేదలకు ప్రాథమిక వైద్యం అందించలేకపోవడంపై ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీలో రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోవడం అవమానకరంగా ఉందన్నారు. గత తొమ్మిది నెలలుగా బకాయిలు చెల్లించకపోవడం పేదల ఆరోగ్యంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని బయటపెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీని నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, బకాయిలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు...
# మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా

- మొదటి పేజీ తరువాయి

కంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91 వేల మెజారిటీతో గెలిచా. మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం**

భారీ మెజారిటీతో గెలిపించినందునే నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం తెలుపుతున్నారు. రెండవ కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ఈ నెల 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నాం.

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు...
## హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

**పెన్ పవర్ డెస్క్:** ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ రేపు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు.

గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జీగా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- మొదటి పేజీ తరువాయి

ఇటీవల రూపొందించిన న్యూట్రిఫుల్ యాప్ కు స్కోచ్ అవార్డు లభించింది. ఈ యాప్ ను 4 లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు" అని వివరించారు. కాగా, రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, పలు రకాల జబ్బులపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చంద్రబాబు వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకలు ఉండే ఆసుపత్రులు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ సర్వే సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధుల వంటి సమస్యలు కొన్ని చోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో అధికంగా హైపర్ టెన్షన్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కొన్ని జిల్లాల్లో మధుమేహం ఎక్కువగా ఉందని వెల్లడించారు.

# అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం తాజాగా నిధులు విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ మద్ధతుతో అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసినట్లు ప్రకటించింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధితో పాటు అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా అమరావతి అభివృద్ధికి నిధులు విడుదల చేసింది. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టులకు సైతం చేయూతనిచ్చింది.

వేల కోట్ల నిధులను ఇప్పటికే అందించింది. ఈ విషయంపై కూటమి పార్టీల ఎంపీలు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా విడుదల చేసిన నిధులతో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సామాన్యులకు షాక్... భారీగా గ్యాస్ ధరల పెంపు!

**పెన్ పవర్ డెస్క్:** వంట గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్‌కు రూ.50 పెంచాయని కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సోమవారం వెల్లడించారు. జనరల్ కేటగిరీ వినియోగదారులతో పాటు ఉజ్వల పథక లబ్ధిదారులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందన్నారు. రేపటి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి తెలిపారు.

ఈ పెంపుతో 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర సాధారణ వినియోగదారులకు రూ. 803 నుంచి రూ. 853కు, ఉజ్వల్ సిలిండర్ రూ. 503 నుంచి రూ. 553కు చేరనుంది. అటు... పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచగా, ఆ భారాన్ని చమురు కంపెనీలే భరించనున్నాయి.

# యువతకు ఉద్యోగాలు ఇవ్వండి

- మొదటి పేజీ తరువాయి

బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. రాయచోటి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే

**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇబ్బందులపై చర్చించారు.
ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి

గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- మొదటి పేజీ తరువాయి

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఏపీ సీఐడీని ధర్మాసనం ఆదేశించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హాయాంలో మద్యం అమ్మకాలలో అక్రమాలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పలువురిని నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డిని మాత్రం ఇంకా నిందితుడిగా చేర్చలేదు. అయితే, తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందనే భావనలో ఉన్న మిథున్ రెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. అయితే, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండానే బెయిల్ ఎలా ఇవ్వగలమని హైకోర్టు తెలిపింది. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. దీంతో, మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను ఈరోజు విచారించిన సుప్రీంకోర్టు... తాము ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఆదేశించింది.

### వక్ఫ్ వివాదం... బీజేపీ నేత ఇంటికి నిప్పు

వక్ఫ్ సవరణ బిల్లు చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో బిల్లు చట్టంగా మారింది. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మొహమ్మద్ అస్కర్ అలీ ఇంటిపై దాడి జరిగింది. దాదాపు 8 వేల మందితో కూడిన గుంపు ఆయన ఇంటికి నిప్పు పెట్టింది. దీంతో, ఆయనకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ దాడితో పోలీసులు అలర్ట్ అయ్యారు. అస్కర్ అలీ ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం సమాజానికి అస్కర్ క్షమాపణ చెప్పారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని హెచ్చరించారు. తుపాకులు, కత్తులు, కర్రలు, రాళ్లు వంటి వస్తువులు దగ్గర ఉంచుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు.

# సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

**పెన్ పవర్ డెస్క్:** పశ్చిమ బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. కొత్త నియామకాలను చేపట్టాలని బెంగాల్ ప్రభుత్వానికి సూచనలు చేసింది. సుప్రీం తీర్పుపై ఉపాధ్యాయులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోనని అన్నారు. తనను జైల్లో పెట్టినా సరే... సుప్రీం తీర్పును అంగీకరించనని చెప్పారు. ఇలా మాట్లాడుతున్నందుకు కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని అన్నారు. తాను బతికున్నంత కాలం ఎవరూ ఉద్యోగం కోల్పోరని చెప్పారు. అందరి ఉద్యోగాలను కాపాడే బాధ్యత తనదని అన్నారు. తనను సవాల్ చేసే వాళ్లకు సమాధానం ఎలా చెప్పాలో తనకు తెలుసని చెప్పారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## ఆధ్యాత్మిక చింతనతో.. మానసిక ప్రశాంతత -మంత్రి సుభాష్





**కాజులూరు, పెన్ పవర్ ఏప్రిల్ 7:** మానవుని దైనందిన జీవితం ఆధ్యాత్మిక జీవితంతో ముడిపడి ఉందని,తద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.కాజులూరులో నూతనంగా నిర్మించనున్న శ్రీ కృష్ణాలయంకు మంత్రి సుభాష్ సోమవారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శంకుస్థాపన చేశారు.కాజులూరులో ఇటీవల రోడ్డు విస్తరణ కార్యక్రమంలో ప్రస్తుతమున్న కృష్ణాలయంను తొలగించారు.ఈ నేపథ్యంలో నూతన ఆలయాన్ని నిర్మించేందుకు స్థానిక కూటమి నాయకులు,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. త్వరలో నూతన ఆలయ నిర్మాణం పూర్తవ్వాలని,ఇందుకు దాతలు, భక్తులు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసర మన్నారు. దైవ చింతన ద్వారానే మానసిక ప్రశాంతత కలుగుతుంద న్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జీవితం పొందేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సుభాష్ ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కాజులూరు గ్రామ సర్పంచ్ దండంగి సరోజని,పంచాయతీ కార్యదర్శి కె.ఈశ్వరి,మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు,ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు అన్యం శ్రీరామ చంద్ర మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## యర్రా నారాయణ స్వామి చిరస్మరణీయుడు

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 7:** గొప్ప వ్యక్తిత్వం గల మనిషి స్వర్గీయ యర్రా నారాయణస్వామి అని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. సోమవారం పెద్ద తాడేపల్లి శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో మాజీమంత్రి స్వర్గీయ యర్రా నారాయణ స్వామి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వాసవి ఇంజనీరింగ్ కాలేజీ ని 2000సంవత్సరం లో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించిన యర్రా పేరున ఒక ఆడిటోరియంను కాలేజ్ యాజమాన్యం నిర్మించింది. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కాలేజీ చైర్మన్ గ్రంధి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత గూడెం గా ఉన్న తాడేపల్లి గూడెంను చదువుల గూడెం గా తీర్చిదిద్దిన మహనీ యుడు యర్రా నారాయణ స్వామి అని అన్నారు. 2000 సంవత్సరంలో నాన్ ప్రాఫిటబుల్ సొసైటీగా వాసవి సొసైటీ ఏర్పడిందని ,18 మంది సభ్యులతో ఈ కాలేజ్ ఏర్పడిందన్నారు. 25 సంవత్సరాలకు చేరుకుందన్నారు .కాలేజీ కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ వాసవీ ఇంజనీరింగ్ కాలేజ్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీకి ఎదగడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. యర్రా చేసిన సేవలు మరువలేను అన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం సామాజిక బాధ్యతగా సమీప గ్రామాలైన పెద్ద తాడేపల్లి ,రామన్నగూడెం గ్రామాలను దత్త తీసుకోవాలన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వర్గీయ నారాయణ స్వామి కృషితో తాడేపల్లిగూడెం ఎడ్యుకేషన్ హబ్ గా తయారైంది అన్నారు. సమిష్టి కృషికి నిదర్శనం వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్వర్గీయ యర్రా నారాయణస్వామి గొప్ప వ్యక్తిత్వం గల మనిషి అని, చిరస్మరణీయుడు అన్నారు. పాతతరం, కొత్తతరం నాయకులకు యర్రా సుపరిచితం అన్నారు. ఉన్నతమైన ఆలోచనలు ఉన్న వ్యక్తి అని, విద్య తోనే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి యర్రా అన్నారు .2000 సంవత్సరం 2001వ సంవత్సరంలో ప్రారంభించిన అనేక ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయబడినప్పటికీ, దినదిన అభివృద్ధి చెందిన వాసవి ఇంజనీరింగ్ కాలేజీ ఎంతో మందికి ఆదర్శం అన్నారు. సమాజాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి విద్య తోనే సాధించవచ్చు అన్నారు. అవసరాలు తీరాక మనిషిని గుర్తు పెట్టుకునే పరిస్థితి లేని కాలంలో 25 సంవత్సరాల క్రితం చేసిన సహకారానికి గుర్తుగా ఆయన పేరు మీద ఆడిటోరియం ఏర్పాటు చేయడం, ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం వాసవి కాలేజ్ యాజమాన్య విజ్ఞత కు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం , యర్రా నాయుడు స్వామి కుమారుడు యర్రా నవీన్ ,తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విగ్రహ శిల్పి దేవికారరాణి ఉడయార్ ను సత్కరించారు.

## రీ ఓపెన్ అయిన అర్జీల విషయంలో మరింత జవాబుదారీతనం కలిగి ఉండాలి





**– జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 7:**రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం ముఖ్యం అన్నారు. అర్హత కలిగిన అర్జీల విషయంలో పరిష్కార విధానంలో చూపే శ్రద్ధ, పరిష్కారం కాని వాటి విషయంలో కూడా తగిన కారణాలు వివరించి సంతృప్తి చెందేలా చూడాలన్నారు. జిల్లాలో 946 అర్జీలు రీ ఓపెన్ అవ్వడం జరిగిందని, వాటిలో ఇంకా 69 అర్జీలు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. రీ ఓపెన్ చేసిన ప్రతి ఒక్క అర్జీదారునీతో వ్యక్తిగతంగా కలిసి పరిష్కార వివరాలు తెలియ చేయడం ముఖ్యం అన్నారు. ఈ రోజు స్వీకరించిన 193 అర్జీలలో రెవెన్యూ 114, పోలీస్ 25, పంచాయతీ రాజ్ 21, ఇతర శాఖలకు చెందిన 33 ఉన్నట్లు తెలిపారు. తాళ్లపూడి గ్రామానికి చెందిన కవల శ్రీనివాస్ అనే వ్యక్తి తన గ్రామానికి 70 కిలోమీటర్ల దూరంలో రామాలయం ఉండేదని, దానిని పున నిర్మాణానికి అనుమతి ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు. పిజిఆర్ఎస్ లో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎమ్ఆర్ఆర్ ప్రేమ్ కుమార్, డిఎల్డివో లు పి.వీణాదేవి, ఏ.స్లీవా రెడ్డి, డిపివో శాంతమణి, ఇతర జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నుండి నీటి సరఫరా

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** పి. ఎర్రగొండ వాటర్ ట్యాంక్ నుండి నీటి సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని మండల పరిషత్ అధికారి కే. బాపన్నదొర తెలిపారు.







సోమవారం పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన నీటి సరఫరా కాని వాటర్ ట్యాంక్, జీవించేదెలా అంటున్న గ్రామ ప్రజలు అనే శీర్షికన వెలువడిన కథనంపై ఎంపీడీవో స్పందించారు. సోమవారం వాటర్ ట్యాంకు కు మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు మంచినీటి సరఫరా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత పంచాయతీలపై ఉందని ఆయన అన్నారు. మంచినీటి సరఫరా లో ఏ విధమైన ఇబ్బందులు ఉన్న యెడల ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో తెలిపారు.

## గూడెంలో డయాలసిస్ కు ఏర్పాటుకు రెండు కోట్లు

### కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ప్రకటన



**తాడేపల్లిగూడెం ఏప్రిల్ 7:**తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ అభివృద్ధికి భవనాల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రకటించారు. సోమవారం స్థానిక మారిశెట్టి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి వర్మ మాట్లాడారు. స్మశాన వాటికల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వర్మ తెలిపారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు .ఢిల్లీలో తమకు ప్రోటోకాల్ సమస్య కాదని, నిధుల సమీకరణ లక్ష్యంగా ప్రోటోకాల్ వదిలి తిరుగుతున్నామన్నారు .ఏడు నియోజకవర్గాల్లో స్మశాన వాటికల సమస్య అధికంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటికలకు చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం చేపడతా మన్నారు. రోడ్లు, డ్రై న్లు నిర్మాణం కోసం ప్రత్యేక పథకాలు, నిధులు ఉన్నాయన్నారు . తాడేపల్లి గూడెం నియోజకవర్గానికి నిధులు కొరత రానివ్వ నన్నారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు, అదనపు భవనాలకు రెండు కోట్లు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పనులు చేపడతా మన్నారు. భీమవరం, పిప్పర రోడ్డుకు 100 కోట్లతో పనులు చేపడుతున్నామని, టెండర్లు పిలుస్తామన్నారు .ఎన్నికల ప్రచారంలో పడమర విప్పర్రు గ్రామ ప్రజలు కోరిన విధంగా 50 లక్షలతో రోడ్డును నిర్మిం చామన్నారు.తాడేపల్లిగూడెం 24 వార్డులో స్మశాన వాటికను ఎలక్ట్రికల్ స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామ న్నారు. కేంద్ర మంత్రి గట్కరి సహకారంతో నేషనల్ హైవేస్ నిధులతో కొన్ని రహదారులకు మరమ్మ తులు చేపట్టామన్నారు. తాడేపల్లిగూడెంలో వందే భారత్ రైలు ఆపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో ఎత్తివేసిన రైలు హాల్ట్ లు తిరిగి ఇవ్వాలని కోరామన్నారు. కొన్ని రైళ్ల హాల్ట్స్ పునరుద్ధరించాలని రైల్వే మంత్రిని కోరామ న్నారు. భీమవరం నుంచి తాడేపల్లిగూడెం రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు కేటాయించామని నెలాఖరులోగా పనులు ప్రారంభిస్తారని తెలిపారు.ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాల న్నారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ 200 కోట్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు రెండు కోట్లు , పడమర విప్పర్రు రోడ్ నిర్మాణానికి 50 లక్షలు, బోడపాడు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేసిన పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్. వలవల మల్లికార్జునరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ కు 478 అర్జీలు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 7 :**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారించే లక్ష్యంతో ప్రతి సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవీ.రామలక్ష్మి ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం – 478 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పరిస్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందన ఈ అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు.ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపడంతో పాటు సంతృప్తి స్థాయిని పెంచేలా కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 07:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఏ.వీ.కే చైతన్య ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంనిర్వహించారు,

ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య కేంద్రంసంస్థఆరోగ్యక రమైన ప్రారంభం ఆశాజనకమైన భవిష్యత్తుఅనే నినా దాన్ని రూపొందించి తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి ప్రపంచ దేశాలన్నీ అధిక ప్రాముఖ్యమివ్వలని పిలుపు నివ్వడంజరిగిందన్నారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిఆరోగ్యమేమహాభాగ్యంఅందరికీ సంపూర్ణ ఆరోగ్యం మనలక్ష్యం అనే నినాదా లతో ప్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ వైయస్ రాయుడు, సూపర్వైజర్ కె.సుధాకర్, ఎం ఎల్ హెచ్ పీ లు చంద్రశేఖర్, లిజి,స్పందన,సుందరి,చిన్నారి,ఎల్ టి.శిల్ప,హెల్త్ అసిస్టెంట్లు టి.నందీష్, వెంకట్రావు ,రామచంద్రం,శ్రీను ఏఎన్ఎం లు మంగ ,విశాలి, రమణ,స్వప్న,అరుణ,అమృత,మునిషా, షలీమా ఆశా కార్యకర్తలు కుమారి,దేవి,జ్యోతి,విజయ,షర్మిల,రామసీతా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు,




## విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ రూములను



## పరిశీలించిన రాష్ట్ర పరిశీలకురాలు

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:** కిర్లంపూడి మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి సరాపరా చేయబోయే స్టూడెంట్ కిట్లను భద్రపరిచే స్టాక్ పాయింట్ రూములను రాష్ట్ర పరిశీలకురాలు బి.భారతి సోమవారం పరిశీలించారు. కిర్లంపూడి మండలానికి సంబంధించిన సర్వేపల్లి రాధాకృష్టన్ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ కు మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కేటాయించారు.దీంతో సోమవారం పాఠశాలకు చేరుకుని స్టూడెంట్ కిట్లను భద్రపరిచే పాయింట్ రూములను రాష్ట్ర పరిశీలకురాలు బి భారతి పరిశీలించడమే కాకుండా, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ చామంతి నాగేశ్వరరావు, ఎంఈఓ లు టి జోసెఫ్, మక్కా చిన్నారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సి.హెచ్. ఎస్ ప్రకాశరావు,సి. ఆర్. పి లు పాల్గొన్నారు.

## వర్షాల పై రైతులను అప్రమత్తం చేయాలి ఎంపిడిఓ.



**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 07:** స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో సోమవారం పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు

ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనలు మేరకు రేపటినుండి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులకు సచివాలయం సిబ్బంది ద్వారా , వాట్సప్ గ్రూప్ ల ద్వారా పంట కోత వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని అవగాహన కల్పించాలని, ఇప్పటికే హార్వెస్టింగ్ అయిన చోట ధాన్యం ను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరిచేలా అప్రమత్తం చేయాలన్నారు.

వర్క్ ఫ్రం హెూం, నాన్ రెసిడెంట్ ఆంధ్రా, డెత్ కన్ఫర్మేషన్, చైల్డ్ ఆధార్ నమోదు, బర్త్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్ సర్వే ల ప్రగతి సచివాలయం వారీగా సమీక్ష జరిపి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.....





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 07 :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవము సందర్బంగా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైకేల్ ఆధ్వర్యంలో ర్యాలీతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో " సై టీబీ " యాంటిజెన్ ఇంజంక్షన్స్ ను ఆసుపత్రి సిబ్బంది అయిన శానిటేషన్ వర్కర్స్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి తొలి విడతలో భాగంగా 15 మంది టీబీ నిర్ధారణ పరీక్షలు, సై టీబీ ఏంటిజెన్ స్కిన్ పరీక్షను చేశారు. దీని యొక్క మార్కెట్ ధర 1,200 నుండి 1500 వరకు ఉంటుందని ఈ కార్యక్రమంలొ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య, సహచర వైద్యులు టీబీ సూపర్ వైజర్ అనిల్ కుమార్ మరియు ఆసుపత్రి డాక్టర్ శ్వేతా, డాక్టర్ వినీల , జనరల్ ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, ఐసీటీసి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డులు పంపిణీ కార్యక్రమం

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:7:** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం

చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గారి ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ (ప్రమాద భీమా) కార్డులను చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో పంపిణీ చేశారులి

రెండు సంవత్సరాలకు కలిపి వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల ప్రమాదబీమాను జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వర్తింప చేయడంతో,టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గారి చొరవతో చింతలపూడి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపించారని,భీమ్ విషయంలో వారి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తామని బోడా నాగభూషణం అన్నారు.

ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూలి 100రూ.చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారనీ,అలాగే టీడీపీ సభ్యత్వ



కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నామని,లి దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చింతలపూడి టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, కార్యదర్శి బోడ సాగర్, మాజీ వార్డ్ మెంబర్ పోతురెడ్డిపల్లి జయరాజు, పడమటి సుబ్బారావు,పీక నాగేంద్ర, సురేంద్ర, పాత చింతలపూడి గ్రామ ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు...





**ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి..**

**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 7 :** సనాతన ధర్మంలో భాగంగా ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలుగా ఉన్నాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనపర్తి మండలం రామవరం గ్రామంలో జీవోద్ధరణ కార్యక్రమంలో భాగంగా 1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించి తలపెట్టిన పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గ్రామీణ ప్రాంతాలలో జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను పునరుద్ధరించడానికి పనిచేస్తుననన్నారు. రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు నవధాన్యాలు, పంచామృతాలను సమర్పించి శంకుస్థాపన వేడుకలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి దంపతులు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి కృష్ణమూర్తి బ్రాహ్మణత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ అంకురార్పణ క్రతువును పూర్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి నల్లమిల్లి సత్యవతి, జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ సర్వీసెస్, చెన్నై కాలడి హృషికేష్ రెడ్డి ఐ టి ఎస్, డాక్టర్ భ్రమర దంపతులు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, చింత సురేష్ రెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, సర్పంచ్ గిరడ గంగాభవాని, ఎంపీటీసీలు గొలుగూరి గౌతమి, లక్ష్మి, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామ దేవత శ్రీ వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి జాతర మహెూత్సవం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 7 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాగ్దేవి నగరం మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఎనిమిది గంటల నుండి జాతర మహెూత్సవం అత్యంత వైభవంగా జరుగుచున్నది. అనంతరం గ్రామ ఊరేగింపు ర్యాలి పుర వీధులలో తిరుగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనుంది. గ్రామ ప్రజలు అమ్మవారి జాతర మహెూత్సవంలో పాల్గొని అమ్మవారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆలయ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. జాతర మహెూత్సవంలో ఏటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగ్గ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారి తెలిపారు.



## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను హత్య చేసిన భర్త....

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న దేవీపట్నం ఎస్సై షరీఫ్..



**దేవీపట్నం,పెన్ పవర్,ఏప్రియల్7:** మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను భర్త హత్య చేసినట్లు దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ తెలిపారు. ఎస్సై షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం పాముగంటి గ్రామానికి చెందిన కోసు గంగన్న దొర, కోసు పాపయమ్మ భార్యాభర్తలు.వీరికి ఇద్దరు సంతానమని తెలిపారు. గంగన్న దొర మద్యానికి అలవాటు పడి తరచూ మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని భార్యని వేధించేవాడని తెలిపారు. ఈ క్రమంలో మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను కర్రతో గట్టిగా కొట్టి గొంతు నులిమి చంపి వేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.దీనికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వివరాలు సేకరించినట్లు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన యమ్ యల్ ఏ చిర్రి బాలరాజు




**బుట్టాయిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:7:** ఏజెన్సీ శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు, కరాటం సాయి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఎండ తీవ్రత పెరిగిన దానిపట్ల అప్రమత్తమై శెట్టి బలిజ యోజన సంఘం వారు ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషదాయకం, మేము కూడా ప్రతి మండలాలలో ఈ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో, ఎస్సై, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాదము కృష్ణ, మండల జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, శెట్టిబలిజ యువజన సంఘం, ఆటో యూనియన్ వారు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం నావంతు కృషి చేస్తా..ఎమ్మెల్యే బండారు

- యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఉద్యోగ శిక్షణ తరగతులు





**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 7:** నియోజకవర్గంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలోసోమ వారం ఏర్పాటుచేసిన పీఎం సూర్య ఘర్ ఎం యు ఎఫ్ టీ బిజ్లీ యోజన పథకం , యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఉపాధి,ఉద్యోగ అవకాశాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.

- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**కిర్లంపూడి పెన్ పవర్,ఏప్రియల్ 7:** దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రు అన్నారు.కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన కాకాడ కుమారి రోడ్డు ప్రమాదంలో ఇటీవల కాలు కోల్పోయింది. దీంతో ఆమెకు ప్రధానమంత్రి అజయ్ ఉన్నతి స్కీం ద్వారా లక్ష రూపాయలు రుణం మంజూరు అయింది. ఆ చెక్కును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా సోమవారం జగపతినగరం గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ ఉన్నతి స్కీమ్ ద్వారా 60 వేల రూపాయలు,బ్యాంకు లోన్ ద్వారా 40 వేల రూపాయలు మొత్తం లక్ష రూపాయలు తో కిరాణా వ్యాపారం చేసుకుని వాయిదాల ద్వారా బకాయి కట్టుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో స్వర్ణ యుగం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జడ్పిటిసి తోట గాంధీ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు,సర్పంచ్ గూడాల శ్రీలతా రాంబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, రాజుపాలెం టిడిపి నాయకులు గ్రంథం ఈశ్వరరావు, గోడే దొరబాబు, కిర్లంపూడి ఏపీఎం ఎస్ .వేదకుమారి సి సి,కె సత్యప్రసాద్ వి . ఓ.లు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మలకపల్లి పీ.హెచ్.సీ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డా.పి.అన్నపూర్ణ ఆధ్వర్యంలో "ఆరోగ్యకరమైన ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు" అనే నినాదంతో మలకపల్లి ఆరోగ్య కేంద్రం నుండి మెయిన్ రోడ్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ తల్లులు, శిశువులు ఆరోగ్యంగా ఉండటం వలన ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని, కనుక తల్లుల ఆరోగ్యం, శ్రేయస్సుపై ప్రతేక శ్రద్ధ వహించడం ద్వారా ప్రసవానికి ముందు సమయంలో, ప్రసవానంతర సమయంలో వారికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడవచ్చని అన్నారు. శిశువుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ వారికి ఇవ్వవలసిన ఆహారం అందించడం, టీకాలను సక్రమంగా వేయించడం, అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే ఆసుపత్రిని సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా శిశు మరణాలను నివారించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరు తల్లులు, శిశువుల ఆరోగ్యం, సంరక్షణపై ప్రతేక శ్రద్ధ వహించాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.పి.సుచందన, ఎమ్.పి.హెచ్.ఈ.ఓ ఎస్.రమేష్, పి.హెచ్.ఎన్ ఎమ్.వేదకుమారి, హెల్త్ సూపర్వైజర్ బి.కృపావరం, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి పిహెచ్ సీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 07 :** మండలంలోని కొత్తపల్లి పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్.తిరన్ అధ్యక్షతన ఆరోగ్య విస్తరణాధికారి డి.ఎన్.మూర్తి సమక్షంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అవగాహనా కార్యక్రమములు నిర్వహించి, ప్రజలకు, విద్యార్థులకు నేటి థీమ్ "ఆరోగ్య కరమైన ప్రారంభం –ఆశాజనక భవిష్యత్" అని ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు వీరలంకపల్లి డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ మంజులావేణి సమక్షంలోవిద్యార్థులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే మితాహారం, తగినంత వ్యాయామము సరయిన ఆరోగ్యపు అలవాట్లు కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ తిరన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి గుడ్ హాబిట్స్, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డా. రామలక్ష్మి, డా.ఝాన్సీ, హెచ్.వి.రాజేశ్వరి,హెడ్ నర్స్ లీల,ఎమ్.ఎల్.హెచ్.పి.లు రమ్య,అరుణ,మౌనిక,హెల్త్
ఆసిస్టెంట్లు పవన్, రమణ ఏ.ఎన్. ఎమ్.నాగలక్ష్మి, ఫార్మసిస్ట్ ప్రసాద్, హాస్టల్ హెచ్.ఎస్.మహాలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

# పెదపళ్ళలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 07:**కళ్ళకు సంబంధించి ఏర్పడే ఇబ్బందులను నిర్లక్ష్యం చేయకూడదని త్వరితగతిన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు లభిస్తాయని కపిలేశ్వరపురం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.సోమవారం పెదపళ్ళ ఎస్ పి బి కే సత్యనారాయణరావు కమ్యూనిటీ హాల్లో కపిలేశ్వరపురం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ,గొడవర్తి సత్యనారాయణమూర్తి నేత్ర వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 72 మందికి పరీక్షలు నిర్వహించి 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించారు. ఆసుపత్రికి మరిన్ని వైద్య పరీక్షల నిమిత్తం 22మందిని తరలించారు. కార్యక్రమంలో డాక్టర్లు సుధారాణి, విజయ్ సునంద్, కొండలరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే







**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 7 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం పరిశీలించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.
ఎమ్మెల్యే తో పాటు కొత్త పేట ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ మురళీ మోహన్ తో కలసి ఏర్పాట్లను పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ,అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఆలయ అధికారులు,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు( గబ్బర్ సింగ్ ), కాయల జగన్నాధం,ఏపుగంటి రాంబాబు, ఏపుగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సంత మార్కెట్ లో డ్రోన్ తో తనిఖీ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** జగ్గంపేట సంత మార్కెట్ లో సోమవారం సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాథరావు ఆధ్వర్యంలో సిబ్బంది డ్రోన్ కెమెరాతో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ఈ డ్రోన్ కెమెరా ద్వారా ఎంత దూరం నుంచి అయినా సరే చిత్రీకరించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు అన్ని ప్రాంతాల్లోని డ్రోన్ కెమెరాతో నిఘా పెడుతున్నామన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 07:**శారీరక,మానసిక ఆరోగ్యంతోనే పరిపూర్ణమైన జీవన ఆనందం సాధ్యమవుతుందని పెదపళ్ళ, చొప్పెళ్ళ పీహెచ్సీ వైద్యాధికారులు డి.సాయికిషోర్, కె శ్రీకాంత్ లు అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్య రక్షణ హక్కు కోసం 1948 ఏప్రియల్ 7న డబ్ల్యూహెచ్ఓ నెలకొల్పిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతియేటా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు కొత్తపేట డివిజన్ అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత ఆదేశాలతో ఆయా పీహెచ్సీ వైద్యాధికారులు కె.శ్రీకాంత్, డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు,ర్యాలీలు నిర్వహించారు. ఆరోగ్యకర ఆరంభాలు%–%ఆశాజనక భవితవ్యాలు అంటూ నినాదాలు చేసారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరాల పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మాతా శిశుసంరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్,రెడ్డి,, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్ఈలు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి,ఉమ, ఆర్.బాలామణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేవం గ్రామ పంచాయతీలో ప్రపంచం ఆరోగ్య దినోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెద్దేవం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి బి.సాంబమూర్తి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరూ శ్రద్ధ చూపాలని, ఆరోగ్యమే మహా భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, సచివాలయ సెక్రటరీ హసీనా బేగం, నామా ప్రకాశం, నల్లాకుల వేణు గోపాలకృష్ణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, కోడి గంగారావు చామకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నా కుటుంబ సభ్యులను పరామర్శించిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:**తాడిపూడి గ్రామానికి చెందిన చెన్నా వెంకటేశ్వరరావు తల్లి చెన్నా వెంకాయమ్మ(93) ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నా గంగాజలం, చెన్నా వెంకట్రామయ్య, బత్తుల సూర్యచంద్రం, చెన్నా శ్రీనివాస్, చెవ్వాకుల సూర్యచంద్రం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నామవరం గ్రామం లో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ వారు ఉక్కు పాదం





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:7:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్,ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ) ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భూక్యా నాగరాజు,అను వ్యక్తి కి సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న వంద లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది
అలాగే టి.నర్సాపురం మండలం,కొత్తగూడెం గ్రామం లో పాత నాటు సారాయి కేసులలో నిందితులుగా ఉన్న బి.దుర్గా రావు,బంధాల మరియా దాసు లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ టి.నర్సాపురం మరియు కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామము కు చెందిన మిడతా నాగ దుర్గా ప్రసాద్ ను కామవరపుకోట తహసిల్దార్ వారి ఎదుట 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారము హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడమైనది
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు

# గోకుల తిరుమల పారిజాతగిరి ప్రదక్షిన రోడ్డు శంకుస్థాపన

**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:7:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం
గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలు ఆరో కొండపై వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఈరోజు ఏడుకొండలకు గిరి ప్రదక్షిణ రోడ్డుకు ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమంలో జరిపించినారు, భూమి పూజ శంకుస్థాపన చేయించిన దాత నరసాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ గోకరాజు గంగరాజు గారు వారి సొంత నిధులతో గోకుల తిరుమల పారిజాతగిరికి ఏడుకొండలు దూరం సుమారుగా రెండు కిలోమీటర్ల 500మీటర్లు సర్వే చేసిన్నారు సిమెంట్ రోడ్డు వేయటకు అంగీకరించారు పది అడుగులు వెడల్పునతో నిర్మాణం చేయబడునని తెలియజేశారు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అధ్యక్షులు పేరిచర్ల జగపతి రాజు గారు వారి పర్యవేక్షణలో జరుగుతుందని తెలియజేశారు రెండు నెలల్లో సిమెంట్ రోడ్డు పూర్తి చేస్తామని తెలియజేసినారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగ ప్రసాదు, వాసవి సాయి నగేష్, దండు ధనరాజు, గొట్టుముక్కల భాస్కరరాజు, మొదలగు వారు పాల్గొన్నారుఅన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలియజేసినారు



## అభివృద్ధికి ఆలవాలము కూటమి ప్రభుత్వం...

- ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 7 :** అభివృద్ధి, సంక్షేమలకు ఆలవాలంగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలో రామవరం కుతుకులూరు పొలమూరు గ్రామాలలో సుమారు కోటి అరవై నాలుగు లక్షలతో ఆయా గ్రామాల్లో నిర్మించిన, నిర్మించ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని తుంగలోకి తొక్కి పాలన సాగించడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రామవరం గ్రామంలో 33.20 లక్షలతో నిర్మించ తలపెట్టి ఐదు సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. పాలమూరు గ్రామంలో 50.90 లక్షలతో నిర్మించిన నాలుగు అభివృద్ధి పనులను ప్రారంభించగా, 25 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టే అభివృద్ధి కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు. కుతుకులూరు గ్రామంలో 19.5 లక్షలతో నిర్మించిన రెండు అభివృద్ధి పనులను ప్రారంభించగా, 35 లక్షలతో నిర్మించ తలపెట్టిన నాలుగు రోడ్లకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్సై శ్రీను నాయక్, సర్పంచ్ గంగాభవాని, లక్ష్మి, మాజీ సర్పంచ్ తేనెల శ్రీనివాస్, చింత సురేష్ రెడ్డి, గొలుగూరు వీర రాఘవరెడ్డి, నెంబర్ 1 శీను, కుతుకులూరు, పొలమూరు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ మూడు రోజులు శిక్షణా తరగతులు

### డివిజనల్ అధికారి నర్సింగరావు...





**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** మండల కేంద్రమైన అడ్డతీగల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమం లో అడ్డతీగల, రాజవొమ్మంగి మరియు వై.రామవరం గ్రామపంచాయతీలకు సంబంధించినటువంటి పంచాయతీ కార్యదర్శులు అదేవిధంగా క్లాత్ మిత్రా (హరిత రాయబారులు) శిక్షణ పొందినారు.
అడ్డతీగల గ్రామపంచాయతీ సర్పంచ్ పప్పుల చిట్టమ్మ.డివిజనల్ పంచాయతీ అధికారి నర్సింగ్ రావు మరియు అడ్డతీగల ఇన్చార్జి విస్తరణ అధికారి పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ. రవికుమార్ ,పంచాయితీ కార్యదర్శి అడ్డతీగలపల్లాల.పద్మ పాల్గొన్నారు.
ముఖ్యంగా వర్మీ కంపోస్ట్ తయారీ
మరియు ప్రతి ఇంటి నుండి తడిచెత్త మరియు పొడిచెత్త వేరువేరుగా సేకరించే విధానము మరియు మండలంలో ఉన్న అన్ని రకాల షెడ్లు ఉపయోగంలోకి తీసుకురావడం కోసం,ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**వెలేరుపాడు,పెన్ పవర్, ఏప్రిల్ 7 :**భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను వెలేరుపాడు బీజేపీ మండల కమిటీ గ్రామ గ్రామాన నిర్వహిస్తుంది. ముందు దేశం తర్వాత పార్టీ చివరకి నేను అనే ఆలోచనతో బీజేపీ పార్టీ కార్యకర్తలు పని చేస్తున్నారని మండల అధ్యక్షులు బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి బాలకృష్ణ మాట్లాడుతూ,జనతా పార్టీ మొదట ఇద్దరు ఎంపీలు గెలిచి,అటల్ బిహారి వాజ్ పేయ్ ఆధ్వర్యంలో ధైర్యంగా ముందుకు సాగి,ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో బీజేపీ రెండువందల నలభై సీట్లు సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.మోదీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన సేవలు అందిస్తుందని, ఉత్తర ప్రదేశ్ లో రామజన్మ భూమి,ముష్కర మూకల మీద సర్జికల్ స్ట్రైక్,వందే భారత్ రైళ్లు,నోట్ల రద్దు,ఇటీవల వక్ఫ్ బిల్లు,ప్రధాన్ మంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి పల్లెటూరులో ప్రతి ఇంటికి కుళాయి,ప్రధానమంత్రి అవాస్ యోజన కార్యక్రమంలో పేద వారికి సొంత ఇంటి కలను నెరవేర్చారు,ముద్ర పథకం ప్రవేశపెట్టి చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారిని ప్రోత్సాహించటం,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, మేక్ ఇన్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఈ దేశ ప్రజలకు బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఈ పది ఏళ్లలో అందించారని అన్నారు.పోలవరానికి భారీ ఎత్తున నిధులు,అమరావతికి నిధులు,త్వరలో అమరావతికి మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## చింతలూరు నూకాలమ్మ ఆలయానికి విరాళం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 07:**చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయానికి గుమ్మిలేరుకు చెందిన ముత్యాల వీర భాస్కరరావు, కృష్ణ వేణి దంపతులు సోమవారం రూ.1,00,116 లు విరాళంగా అందజేశారు. ముందుగా తమ కుటుంబ సభ్యులైన ముత్యాల విజయకిరణ్, శ్రీవల్లి, ప్రమోద్ శౌర్య, ప్రణీత్ రామ్, ఉండవల్లి వీర వెంకట గోపీ చౌదరి, విజయలక్ష్మి, నిక్షిత్,ఆద్యలతో కలిసి నూకాలమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాలిగోపురం నిర్మాణం నిమిత్తం ఈ మొత్తం విరాళాన్ని వినియోగించమని కోరుతూ దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఉత్సవ కమిటీ చైర్మన్ గన్ని వెంకట్రావులకు అందజేశారు. కార్యక్రమంలో వైట్ల గంగరాజు, వైట్ల శేషుబాబు, వాకా గోవిందరాజు, దాసరి సుబ్బారావు, పులుగుర్త పవన్ కుమార్, తాళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు. దాతలను వారు అభినందించారు.

# ఘనంగా పెద్దేవం గ్రామ దేవత శ్రీ గార్లమ్మ తీర్థం

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:**పెద్దేవం గ్రామ దేవత శ్రీ గార్లమ్మ తీర్థం సోమవారం జరిగింది. గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. చీరలు, గాజులు, పండ్లు, పూలు రకరకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, నల్లాకుల వేణు గోపాలకృష్ణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, కోడి గంగారావు, చామకూరి సత్యనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.



## కర్ణాటక లోని పలు దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 7 :**అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు
ఆలయాల సందర్శనకు మిత్రులు, టీడీపీ నాయకులతో కలసి కర్ణాటక రాష్ట్రం వెళ్ళారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సోమవారం అక్కడ పలు ఆలయాలను సందర్శించారు. గోకర్ణ లోని ఆత్మ లింగ దర్శనం చేసుకున్నారు. అనంతరం మురుడేశ్వర్ లోని శివ దర్శనం చేసుకున్నారు. కొల్లూరు లో మూకాంబికా అమ్మ వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, చిర్ల రామన్న కాపు, తేతల గోవిందరెడ్డి, తాడి శేషారెడ్డి లు ఉన్నారు.

# మహిళలు ఉద్యమం చేస్తున్న పట్టించుకోవడం లేదు.



### మద్యం షాప్ తోగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 7 :**మండపేట సప్తగిరి ధియేటర్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని గత 17 రోజులుగా మహిళలు ఉద్యమం చేస్తున్న పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ విమర్శించారు. 28, 29, 30 వార్డుల ప్రజలు సోమవారం అమలాపురం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకొని గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భం గా పిల్లి శ్రీనివాస్, మహిళలు మాట్లాడుతూ ప్రజలు తీవ్ర అభ్యంతరం చెబుతున్న కనీసం ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్కడి స్థానికులు డిమాండ్ ను అనుసరించి మద్యం దుకాణం వేరే చోటు కు మార్చుకోవాలని పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కోరారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు మీడియా కు తెలిపారు.

## దోమల వ్యాప్తిని పూర్తిగా నియంత్రించాలి



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 07:**దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా వ్యాధి నివారణాధికారి నక్కా వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం జొన్నాడ ఇటుక బట్టీలను, పెదపళ్ళ పీహెచ్సీని ఆయన పరిశీలించారు. దోమల వ్యాప్తిని నివారించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు జ్వర సర్వే నిర్వహించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులతో అన్నారు. కార్యక్రమంలో పెదపళ్ళ పీహెచ్సీ వైద్యాధికారి డా. సాయి కిషోర్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజా అక్కులు, ఎం ఎస్ ఎన్ రెడ్డి, సూపర్వైజర్లు శ్రీనివాస్, ఉమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బధిర విద్యార్థులకు ఉచితంగా మొబైల్ ఫోన్లు

### అందజేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 7 :**జిల్లా భిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరుగుతున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆరుగురు బధిరులకు రూ.15 వేలు విలువైన మొబైల్ ఫోన్లు ఉచితంగా అందజేసారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఇన్చార్జి ఏడీ లక్ష్మణరావు, సూపరింటెండెంట్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

డాక్టర్ చప్పిడి



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 7 :**ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆహారం నియమాలు పాటించాలని వెనకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మధుమేహ, రక్త పోటు పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ 1950 నుంచి ప్రతి సంవత్సరం ఈ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆహారపు అలవాట్లు వ్యాయామము తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని అలాగే ఎక్కువగా స్థూలకాయం వచ్చే అవకాశాలు మన భారతీయుల్లో ఎక్కువగా ఉంటుంది వచ్చే 20 ఏళ్లలో భారతీయుల్లో సుమారు 40 కోట్ల మంది స్థూలకాయం బారిన పడే అవకాశం ఉంది కారణం మనం తినే జంక్ ఫుడ్స్ అయితేనే వ్యాయామ రహితంగా మనం ఉండటం అయితేనే ఇలా అనేక రకాల అజాగ్రత్త వల్ల అనారోగ్యానికి గురవుతాము అందుచేత ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని తద్వారా రక్త పోటు అలాగే గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో కోశాధికారి పద్మావతి, భవాని దుర్గ నాగమణి అనంత్, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకొని కమ్యూనిటీ హాలు వినియోగంలోకి తేవాలి

దోకుబుర్ర భద్రం ఆధ్వర్యంలో ఏడిసి కి వినతి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 7 :**24 వ డివిజన్ జగన్నాథపురం బాపూజీ నగర్ నందు నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్ విద్యుత్ మీటర్ ఏర్పాటుచేయాలని దోకుబుర్ర భద్రం విజ్ఞప్తి చేసారు.అదేవిధంగా నగరపాలక సంస్థ జనరల్ నిధులతో నిర్మాణం చేసిన కమిటీహాల్ బిల్లులు మంజూరు కొరకు గతంలో రెండు పర్యాయములు జిల్లా కలెక్టర్,కమిషనర్ లను కలసి విజ్ఞాపనా పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.దయచేసి తమ అభ్యర్ధనలను పరిగణనలోకి తీసుకుని సదరు బిల్డింగ్ తాలూకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజలు కమ్యూనిటీ హాలు ఉపయోగించేలా చేయాలని దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక అధ్యక్షులు భద్రం మాస్టారు, ఉపాధ్యక్షుడు నందిక వీరబాబు సోమవారం జరిగిన నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఏడిసి సుధాకర్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులకు పునరావాస కాలనీ వెళ్లే నాటికి ప్యాకేజీ ఇవ్వాలి




**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 7.** పోలవరం ప్రాజెక్టు వలన 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం 2022 సంవత్సరాని ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండని యువతి,యువకులు పరిహారానికి అనర్హులు అనడం సమంజసం కాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్రయ్య పార్టీ సమావేశంలో అన్నారు.
సిపిఎం పార్టీ మండల సమావేశం మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నాడు నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లాడుతూ ప్రయారిటీ గ్రామాల్లో గ్రామసభలు పెట్టి కటాఫ్ డేటు అంటూ నిర్వాసితులను గందరగోళపరచడం సరికాదన్నారు.పునరావాస కాలనీలకు వెళ్లే నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి,యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను సముచిత స్థానం కూటమి ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఆర్ అండ్ ఆర్ గ్రామాన్ని యూనిట్ గా చేయకుండా సగభాగం ముంపులో ఉందని పిడిఎఫ్ లో ప్రకటించడం అంటే మిగిలి ఉన్న గ్రామాన్ని అన్యాయం చేయడమేనని అన్నారు.ఎంతవరకు నిర్వాసితులను తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న పనులను మానుకోవాలని హితవు పలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,నానుపల్లి వెంకటేశ్వరావు,తాళ్లూరి శ్రీనివాసరావు,సుబ్బయ్య,ఆవుల మురళీకృష్ణ,పాయం సత్యనారాయణ,మడెం బాబు,తెల్లం తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆహారపుఅలవాట్లతో ఆరోగ్యం -ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 7 :** మంచి ఆహారపుఅలవాట్లు అలవాట్లతో ఆరోగ్య జీవనం గడుపవచ్చునని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 సందర్భంగా సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ %డ% ది టీమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన, 2 కె నడక ను నాగమల్లి తోట టీమ్ హాస్పిటల్ నందు నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి చిన్న వయసు ప్రతిరోజూ వ్యాయామం, పోషకాలు కలిగిన సంప్రదాయ ఆహారం తీసుకోవాలని అన్నారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ చైర్మన్ సూర్య గ్లోబల్ అండ్ టీం హాస్పిటల్స్ ప్రముఖ అవార్డు విన్నర్ ఐకాన్ ఇన సర్జికల్ అంకాలజి, ఆంధ్ర ప్రదేశ్ డాక్టర్ వీర్రాజు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవాలని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం, వ్యాయామం దినచర్యలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఇంటి పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు ఎక్కువ రోజులు దృఢంగా ఉండగలదని అదే రీతిలో ప్రతి మనిషి చిన్న వయసు నుండి అనగా పుట్టిన నాటి నుండి పౌష్టిక ఆహారం తింటూ సమయానికి రక్షణ టీకాలు వేయించుకుంటూ భవితవ్యాన్ని బలపరుచుకోవాలని ఆ ఉద్దేశంతోనే ది టీమ్ హాస్పిటల్ ని స్థాపించడం జరిగిందని తెలియజేసినారు.అంతేకాకుండా అందులో భాగంగా ప్రతి ఒక్కరికి చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎటువంటి రుగ్మత అయిన ఛేధించేందుకు, నయం చేయటానికి లేటెస్ట్ టెక్నాలజీ రోబోటిక్ సర్జరీని మొదలుపెట్టడం జరిగిందని, వైద్యం కొరకు దూరప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదని, మన కాకినాడలోనే అత్యంత విలువలతో కూడిన టెక్నాలజీ, అనగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోటి ఒక గొప్ప నైపుణ్యతతో, వినూత్నమైన రీతిలో రోబోటిక్స్ చికిత్స మొదలు పెట్టినారని అందులో భాగంగా జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆంకాలజీ అన్ని విభాగాలలో మనిషికి అతి నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని తెలియజేసినారు.అందులో భాగంగా అందరూ బాగుండాలని మీకోసమే మేము అన్నట్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ సూర్య గ్లోబల్ ,ది టీమ్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తమ గళాన్ని విప్పి భరోసా ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా లైఫ్ స్టైల్ క్లినిక్ ద్వారా ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులు చక్కగా అందరికి అవగాహన, ఆరోగ్యం గురించి ఆహార పద్ధతుల గురించి తెలియజేస్తారని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నారని తద్వారా అనేక మందికి ఆరోగ్యం యెడల అవగాహన కల్పించాలని తన ముఖ్య ఉద్దేశంగా తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో అతి తక్కువ ధరలో, దాదాపు రూ.8000 ల ఖరీదు చేసే పరీక్షలు అన్నీ కేవలం రూ.999 లకే ప్రతి ఒక్కరికి అందుబాటులో తెచ్చి, చక్కటి ఆరోగ్యాన్ని ఇచ్చి వారికి సేవలు అందించాలనే ఉద్దేశంతో హెల్త్ ప్యాకేజీలు పెట్టడం జరిగిందిని తెలిపారు.అనేక విభాగాల్లో ఈఎస్ఐ, ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్నటువంటి ఏకైక హాస్పిటల్గా సూర్య గ్లోబల్, ది టీమ్ హాస్పిటల్ అన్నారు.కార్యక్రమంలో డా.అద్దాల సత్యనారాయణ,డా. చప్పిడి వెంకటేశ్వరరావు,తలాటం సత్య,రాజా,తిరుపతి రావు,వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల బెల్లం నియంత్రణ నోటీసులు జారీ



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్7:** మండల కేంద్రమైన అడ్డతీగల లో సారానిషేధం అధికారి సోమవారం విశ్రాంతి ఉద్యోగుల భవనం వద్ద కిరాణా దుకాణదారులతో నవోదయం 2.0 సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నాగరాహుల్ మాట్లాడుతూ ఐదు కేజీలు మించి నల్ల బెల్లం,తెల్లబెల్లం అమ్మడానికి వీలు లేదు అని తెలిపారు. ఎవరైనా సారా అమ్ముతూ లేదా తయారు చేస్తూ పట్టుబడిన వారి నుండి బెల్లం ఎక్కడ నుండి కొనుగోలు చేశారని తెలుసుకుని,వారిపై బైండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. బెల్లం డీలర్ల తప్పనిసరిగా అనుమతి పత్రం కలిగి ఉండాలని అనుమతి పత్రం లేకుండా బెల్లం కొనుగోలు చేయరాదని, 4000 కింటాలకు మించి నిల్వ చేసుకోకూడదాని తెలిపారు.ఎవరైనా నల్ల బెల్లం మరియు బెల్లం ఎక్కువ మోతాదులో అమ్మకాలు జరిగినచో, మాకు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సన్యాసిరావు. కిరాణా వర్తక సంఘాలు వారు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జగ్గంపేట సెంటర్ లో ద్విచక్ర వాహనదారులను నిలిపి హెల్మెట్ ధారణ పై వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టాలను వివరించారు. అలాగే పెరిగిన చలాన్ల కోసం వారికి తెలియజేశారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుంటే ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాపాయం తప్పుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు, ట్రైనింగ్ డిఎస్పి, సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవం పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సూపరింటెండెంట్ డాక్టర్ టి.ప్రణీత్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ పి.ఆర్.ఎస్.జి వర్మ సోమవారం ఏ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు, మహిళలు మరియు గర్భిణీ స్త్రీలకు సాధారణ పురుడు కోసం అవగాహన కల్పించారు. సాధారణ పురుడు జరగడానికి చేయాల్సిన వ్యాయామాలు మరియు పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ పాటించాల్సిన ఆహార అలవాట్లు, ఆపరేషన్ కంటే సాధారణ పురుడు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సాధారణ పురుడు సులువుగా జరగాలంటే గర్భిణీ స్త్రీలు ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం పది నిముషాలు పాటు నడవాలని, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని మరియు ముఖ్యంగా మలబద్ధకం లేకుండా చూసుకోవాలి డాక్టర్ వర్మ తెలిపారు.

## ఐటీడీఏ పిఓ పలు మండలాల్లో సుడిగాలి పర్యటన..



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** మంజూరైన అంగనవాడి భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం అడ్డతీగల మండలంలో ప్రాజెక్ట్ అధికారి పర్యటించారు. అడ్డతీగల మండలం గొండోలు పంచాయితీ,పరిధిలోని చేనుపాకలు గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న అంగనవాడి భవన పనులను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కట్టా. సింహాచలం మాట్లాడుతూ గంగవరం మండలంలో కొమర గొంది గ్రామంలో అదేవిధంగా అడ్డతీగల మండలంలోని చేను పాకలు గ్రామంలో నూతన అంగనవాడి భవనాలు నీతి అయోగ్ ద్వారా ఒక్కొక్క అంగన్వాడి భవనానికి 12 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందని,అదేవిధంగా జూన్ నెల నాటికి భవన పనులు పూర్తి చేయాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి నూతన అంగన్వాడి భవనాలు విద్యార్థులకు ఉపయోగపడాలని ఆయన అన్నారు. అదేవిధంగా అడ్డతీగల గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలను అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఆశ్రమం పాఠశాలలో ప్రతిరోజు మెనూ ప్రకారం ఏ ఆహార పదార్థాలు పెడుతున్నది ఆరా తీశారు, అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యా బోధన ఏ విధంగా సాగుతుందన్నది ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సెలవులు అనంతరం ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి భవిష్యత్తు ఉండే విధంగా లక్ష్య సాధన పెట్టుకోవాలని, ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు సెలవులకు వెళ్లిన తర్వాత ప్రతిరోజు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు ప్రతిరోజు చదువుకోవాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట అన్నా క్యాంటీన్ లో అన్నదానం




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో సోమవారం అన్నదానం నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన మహా టీవీ రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం సందర్భంగా ఆయన ఆర్థిక సహాయం అందించారు. ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, కోడూరి రమేష్, గారపాటి మధు, కృష్ణమోహన్, పుర్రె వీరబాబు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.

## టిడిపిలో కుటుంబ సాధికార సారథులు నియామకం పై అవగాహన సదస్సు

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 7:** పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి మండల కుటుంబ సాధికార సారథుల నియామకంపై అవగాహన సదస్సు మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్ఛార్జ్?లుగా ఒక పురుషుడు, ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి చేరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని దీనికి అనుకూలంగా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇంచార్జ్?లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామని తెలిపారు. సాధికార సారథులుగా పురుషులతో సమానంగా మహిళలతూ సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, అడబాల భాస్కరరావు, కుంచే రాజా, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, పాలకుర్తి ఆదినారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, యర్రం శెట్టి బాబ్జి, పాల్గొన్నారు.



## మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ



**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 7:**నాన్ ఆక్వాజోన్‌లోని చెరువులను ఆక్వా జోన్‌లో పెట్టేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు మంచి అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్‌డీవో ఆర్.నూకరాజు అన్నారు. సోమవారం ఈమేరకు ఆర్యవటం గ్రామ పంచాయతీలో ఆక్వా గ్రామ సభ నిర్వహించారు.సర్పంచ్ వనుం సూర్యావతి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది.ఇంతవరకు ఆక్వా జోన్‌లో లేని చెరువులను ఆక్వా జోన్‌లో పెట్టేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. గతంలో తవ్విన చెరువులకు కొత్తగా లైసెన్స్ పొందేందుకు తీర్మాణం చేశారు. కొత్తగా చెరువులు తవ్వాలనుకునేవారు గ్రామసభల ద్వారా తీర్మాణం పొందాలని ఆయన సూచించారు.ఆక్వారైతులకు సంబంధించి ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కె.సూరిబాబు, వెంకట్, పంచాయతీ సిబ్బంది,స్థానిక ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామవరపుకోట లో విజులెన్స్, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ వారు మెరుపు దాడి





**కామవరపుకోట, పెన్ పవర్, ఏప్రిల్:7:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం

శ్రీ వి శ్రీరాం బాబు, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా, కామవరపుకోట గ్రామంలో విజిలెన్సు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఎరువులు మరియు పురుగు మందులు షాపు అయిన మేస్సేర్స్ శ్రీ సూర్య ఆగ్రో ఎంటర్ ప్రైజెస్ తనికీ చేయగా 'ఓ' ఫారం లేనటువంటి రు.1,51,250/-లు విలువ కలిగిన 6.550 మెట్రిక్ టన్నుల ఎరువులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్ లేనటువంటి రు.91,880/-లు విలువ కలిగిన 24 లీటర్ల పురుగు మందులు గుర్తించి అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగినది. ఈ తనికీ విజిలెన్సు ఏఓ జి. మీరయ్య, విజిలెన్సు యస్ ఐ శ్రీ సిహెచ్ రంజిత్ కుమార్ మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీ సి. పవన్ కుమార్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది .

## గోదామును సందర్శించిన ఆర్డిఓ రాణి సుష్మిత



**గోపాలపురం ,పెన్ పవర్ ,ఏప్రిల్ 7:**గోపాలపురం గ్రామ శివారులో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న ప్రభుత్వ సివిల్ సప్లై గోడౌన్ ను కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న ప్రభుత్వా నిత్యావసర వస్తువులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వివిధ రకాల వస్తువులను పరిశీలించారు. వస్తువుల నిల్వలు రికార్డుల్లో నమోదైన వాటికి ఉన్నాయా లేదా అనే విషయంపై చూసి తెలుసుకున్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ కే.అజయ్ బాబు, సివిల్ సప్లయర్ డిటి దివాకర్, గోడౌన్ ఇంచార్జ్ వీరభద్రుడు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈదురు గాలులు వడగండ్లతో కూడిన భారీ వర్షం



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** మండలంలో సోమవారం మధ్యాహ్నం భారీ ఉరుములు మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో గత వారం రోజుల నుండి మండలంలో ఏదో ఒక ప్రాంతంలో వర్షం కురుస్తూనే ఉందని రైతులు తెలిపారు. సోమవారం వడగండ్లతో భారీ వర్షం కురిసింది అన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉంటుందని, అనంతరం కారుమబ్బులతో ఉరుములు మెరుపులతో వర్షం కురుస్తుందని తెలిపారు. వడగండ్ల వర్షంతో మామిడి,జీడిమామిడి పంటలకు నష్టం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సోము వీర్రాజు విజయోత్సవ ర్యాలీకి తరలిరండి



**రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు**

**గోకవరం, పెన్ పవర్,ఏప్రిల్ 07 :** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు రెండవసారి ఎమ్మెల్సీగా నియమితులైన సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ, ఘన సత్కారం నిర్వహిస్తున్నామని, ఈ భారీ ర్యాలీకి ప్రతి ఒక్కరు తరలిరావాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక తంటికొండ రోడ్డులోని బీజేపీ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన ఉదయం ఏడున్నర గంటలకు గోకవరం చుట్టుపక్క గ్రామాల నుంచి రామసేన సభ్యులు బిజెపి కార్యకర్తలు, నాయకులు తంటికొండ రోడ్డులోని సీఎండీ, బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకుంటారన్నారు. అక్కడ నుంచి బైకు ర్యాలీ ప్రారంభమై కోరుకొండ మీదగా రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ చేరుకుంటుందన్నారు. అక్కడి నుంచి ఉదయం 9 గంటలకు మొదలై మంజీరా హొటల్ వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందన్నారు. అనంతరం మంజీరా హొటల్లో సోము వీర్రాజుకు ఘన సత్కారం నిర్వహిస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ ఉన్నతి కోసం అనేక సేవలందిస్తున్నామన్నారు. త్వరలోనే పార్టీలోకి వేలాదిమంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి నిబంధనలు మేరకు జనసేన,టిడిపి నుంచి రాజీనామా చేసి బయటకు వచ్చిన వారిని, అలాగే ఇతర పార్టీల వారిని అధిష్టానం ఆదేశాల మేరకే పార్టీలో చేర్చుకుంటున్నామన్నారు. రంపచోడవరం జగ్గంపేట రాజనగరం మూడు నియోజకవర్గంలో తమ సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత్రికేయులు గాని ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. రేపు రాజమహేంద్రవరంలో జరిగే భారీ విజయోత్సవ ర్యాలీకి మూడు నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, కరిబండి వెంకటేశ్వరరావు, ప్రగడ ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతం అన్నదానం



- దాతల సహకారం... దీనులకు ఆహారం
- అన్నదానానికి 96 వారాలు
- 8 ఏళ్లుగా అన్నదానం

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** ధర్మం ఆచరించాలంటే శరీరం శక్తివంతమై ఉండాలి. శారీరక శక్తికి ఆహారం అవసరం. ఆహారంలోని ప్రధాన భాగమే అన్నం. వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో అన్నానికి ఆధ్యాత్మిక అనుబంధం ఉన్నదని వేదాలే చెబుతున్నాయి. అన్నమే బ్రహ్మగా, పరబ్రహ్మగా, ప్రాణంగా, ఆయువుగా నీతి నియమ జీవన విధానానికి మూలంగా మంచి చెడుల నిర్ణయాధికారిగా, బతుకు ఎంత భావిస్తున్నారు. దానాల్లో భూదాన, గోదాన, సువర్ణ, గృహ దానాలు ఎన్ని ఉన్నా... అన్నదానంతో సమానమైనవి కావు ఏది ఇచ్చినా ఇంకా కావాలనిపిస్తుంది. అన్నదానం ఒక్కటే పూర్తిగా సంతృప్తినిస్తుంది.



నిరుపేదలు ఏ ఆసరా లేని అనాధలకు అన్నదానం చేయాలనే సత్ సంకల్పంతో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శ్రీ ఉమా రాజరాజేశ్వరి అన్నదాన కమిటీ పేరుతో కొందరు పెద్దలు సంఘంగా ఏర్పడి ఈ అన్నదాన పథకం అను బృహత్తర సేవా కార్యక్రమాన్ని 2016 వ సంవత్సరంలో ప్రారంభించారు. నిరుపేదలు, వయోవృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, దివ్యాంగులు, కుటుంబ సభ్యులు నిరాదరణకు గురైన వారికి, స్వయం పోషక స్థితిలో లేని వారికి కులమత వర్గ భేదం లేకుండా ప్రతీ సోమవారం శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద మానవసేవయే.. మాధవ సేవ అన్న శ్రీవారి సూక్తిని అనుసరించి ఆకలి తీరుస్తున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పలువురు దాతలు అందిస్తున్న సహకారంతో ఈ కార్యక్రమం ఎనిమిది సంవత్సరాలు నుంచి నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని, తల్లిదండ్రుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, తదితర వేడుకలు జరుపుకుంటున్న వారు ఆరోజుకు వారికి తోచినంత సాయం చేసి ఒకరోజు భోజనం సమకూరుస్తున్నారని వివరించారు. శ్రీ రాజేశ్వరి అన్నదాన కమిటీ ప్రారంభించి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామంలో దీనస్థితిలో ఉంటూ ఆకలిగొన్న వారి వివరాలను మా కమిటీ దృష్టికి తీసుకువస్తే అలాంటి వారికి వారి వారి ఇళ్ళ వద్దకే భోజనం అందించే ఏర్పాట్లు ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీ సోమవారం ఈ అన్నదాన కార్యక్రమం ఎలాంటి ఇబ్బంది లేకుండా దాతల సహాయ సహకారాలతో దిగ్విజయంగా కొనసాగుతోందని, నిరుపేదలు మనస్ఫూర్తిగా భోజనం చేస్తుంటే సంఘ సభ్యులందరికీ సంతృప్తిగా ఉంటుందని కమిటీ సభ్యులు జి. వీర వెంకట వీర్రాజు (వీర్రాజు మాస్టారు), మద్దిపూడి వెంకటేశ్వరరావు, (తెల్లబ్బు), పిరాట్ల వరప్రసాద్, గుమ్మళ్ళ వీరభద్రరావు, మేలిం రాంబాబు, ఏలేటి వెంకన్న బాబు తెలిపారు.

# వాడపల్లి చందన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**భక్తుల సందడి నడుమ శ్రీవారి కళ్యాణం**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 7** :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభు క్షేత్రంలో సోమవారం ఉదయం స్వామి వారి మేలుకొలుపు సేవ,, ఐశ్వర్య లక్ష్మి హోమం, అలంకరణోత్సవం ఉత్సవం సుప్రభాత సేవ, ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.సోమ వారం మొదటి రోజు విశ్వక్సేన



పూజ,పుణ్యాహవచనము, ఋత్విక వరుణ, దీక్షాధారణ,మృత్సంగ్రహణ ,,అంకురార్పణ,వాస్తు పూజ,అగ్ని ప్రతిష్టాపన,వాస్తు హోమము అత్యంత వైభవంగా జరిగాయి, అనంతరం ఆలయ అర్చకులు ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు ఎంతో కనుల పండుగ పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి పూజా కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి గరుడ వాహన పై కొలువు తీరారు. హోమము, భేరీ పూజ,దిగ్ దేవతా బలిహారణ, ధ్వజా రోహణ,నీరాజన మంత్రపుష్పములు, స్వామి వారి పూజా కార్యక్రమం నిర్వహించారు . అనంతరం





స్వామివారి కల్యాణ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకుతీర్థ ప్రసాదాలు అందించారు.

# డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** బాయిలర్ డ్రైనేజీలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలో ఉన్న ఓ పరిశ్రమలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయవాడ నగరానికి చెందిన వేముల శివ (29) ఫ్యాక్టరీ కి పని మీద వచ్చి ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయాడు. ఇంతలో బాయిలర్ నుంచి విడుదల అయిన వేడినీటి కారణంగా అతడు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ విషయం సీఐ పి. విజయ శంకర్ ఆదేశాలతో ఎస్ఐ వి. మౌనిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ కేంద్రాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7:** పేదింటి మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని దివిలి, కాండ్రకోట, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను ఎమ్మెల్యే చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం మహిళలకు కుట్టు శిక్షణతో పాటు కుట్టు మిషన్లను అందించనున్నట్లు తెలిపారు. కుట్టుమిషన్ శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని, మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకొని, ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. శ్రీలలిత, మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, కూటమి నాయకులు కె. వెంకట శ్రీనివాసరావు (కోటి), ఎలిశెట్టి నాని, తూతిక రాజు, రంధి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యవసర వస్తువులు,దుస్తులను కృష్ణార్జున ఫౌండేషన్ అందించారు





**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 7.** కృష్ణార్జున ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాన్ని మండలంలోని భీమవరం గ్రామంలోని వివేకానంద స్కూల్ నందు వృద్ధులకు వస్త్ర దానం,అన్నదాన కార్యక్రమాన్ని కాకునూరు కృష్ణార్జునరావు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన విఆర్ పురం ఎస్ ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ కృష్ణార్జున ఫౌండేషన్ సంస్థ గురించి నేను వార్తా ప్రచురణ ద్వారా తెలుసుకున్నానని,దేశం గర్వించదగ్గ మహెూన్నతమైన వ్యక్తి స్వామి వివేకానందుని స్పూర్తిగా తీసుకొని విద్యాలయాన్ని స్థాపించి విద్యార్థులకు విలువలతో కూడుకున్న విద్యను అందించడం మరియు వృద్ధులకు,ఆపదలో ఉన్న వారికి ఆర్థికసాయం చేయడం అభినందనీయమని కొనియాడారు.నోముల రామారావు,శ్రీమంతుల వెంకటరమణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యను అభ్యసించి,కృష్ణార్జున ఫౌండేషన్ సంస్థను స్థాపించి మండలంలో 12 సంవత్సరాల నుంచి తను సంపాదించిన సగభాగం వృద్ధులకు,అనాధలకు,ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం కృష్ణార్జున రావు అతని సతీమణి దుర్గ భవాని విద్యార్థుల తల్లిదండ్రులు,అతిథులు సన్మానించారు.

# బదిలీ స్వామి కళ్యాణ మహెూత్సవం





**రామకృష్ణ బృందం వారి చే భజన కార్యక్రమం**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 7 :**డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో సోమ వారం వేకుజామున స్వామి వారి మేలుకొలుపు సేవ అలంకరణోత్సవం,అర్చక స్వాములు వాడపల్లి శేషాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్యఉపాసన, బలిహెూరణ, అంగరంగ వైభవంగా కళ్యాణ మహెూత్సవం జరిగింది. అనంతరం రామకృష్ణ భజన బృందం వారి చే భజన కాలక్షేపం, సకల, కళల, ఉచిత శిక్షణ కేంద్రం, చిన్న పిల్లలచే, సంస్కృతిక కార్యక్రమాలతో కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుచున్నది అన్ని ఆలయ ఈవో వి.వెంకటరమణ మూర్తి అన్నారు.

## ఎంపీపీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం స్పెషల్ డ్రైవ్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:** మండల పరిధి తిరుమాలి గ్రామంలో ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం స్కూల్ ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు తూము రౌతు శ్రీనివాసరావు వినూత్న పద్ధతిలో తయారుచేసిన విద్యార్థుల వెల్కమ్ ఫ్రేమ్ ఆ గ్రామంలో తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే, తిరుమాలి గ్రామం, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరం2025-2026 కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ పాఠశాల ఉపాధ్యాయులచే సోమవారం నిర్వహించారు. పాఠశాలలో వినూత్నమైన పద్ధతిలో విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనుట కోసం టి.శ్రీనివాసరావు మాస్టారు తయారుచేసిన వెల్కమ్ ఫ్రేమ్ చాలా ఆకర్షణీయంగా విద్యార్థులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో సోమవారం నాటికి సుమారు 41 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొనుటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పి బాబురావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలసిందిగా గ్రామ పెద్దలను ప్రజలను తల్లిదండ్రులను కోరుట జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు ఏ ప్రసాద్ బాబు, తూము రౌతు శ్రీనివాసరావు, ఏ సత్య గౌరీ, టి రాజ్యలక్ష్మి,ఆర్ రాజ్యలక్ష్మి, జి రాజ్య కళ, తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్స్ ఆదిలక్ష్మి, రామలక్ష్మి లు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు . ఉపాధ్యాయుల కృషికి గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు.

## ఆంధ్ర అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం - ఎంపీ పురందేశ్వరి





**గోపాలపురం ,పెన్ పవర్,ఏప్రిల్ 7:**ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నదని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం ప్రకాష్ రావు పాలెం గ్రామంలో సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పురందేశ్వరి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్ర అభివృద్ధిలో దూసుకుపోతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు అన్ని రకాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తుంది అని అన్నారు. అందులో భాగంగానే సుమారు లక్ష కోట్లు పై నిధులతోనే రాష్ట్రంలో జాతీయ రహదారులు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అలాగే అమరావతి నిర్మాణంతోపాటు చుట్టుపక్క ప్రాంతాల రహదారుల నిర్మాణానికి ప్రధాని మోడీ కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. జరిగిన బడ్జెట్లో సైతం ఆంధ్రకి అధిక నిధులు కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు. పట్టణాల నుండి మారుమూల గ్రామాల వరకు ఆంధ్ర అభివృద్ధి చెందాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తాను ఈ నియోజకవర్గ ప్రజానీకానికి ఎంతో రుణపడి ఉంటారాని అన్నారు. జరిగిన ఎన్నికల్లో తమకు అత్యంత మెజారిటీని అందించిన ఈ ప్రజల రుణాన్ని తీర్చుకోలేనని అన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తారని అన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారాలతో కూటమి ప్రభుత్వ ప్రోద్బలంతో గోపాలపురం నియోజకవర్గాన్ని ఆంధ్రలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. ప్రకాష్ రావు పాలెం గ్రామంలో సిమెంట్, తారు రోడ్డు రహదారులు నిర్మాణం పనులను చరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, ఏఎంసీ చైర్మన్ బ్రహ్మరాజు, టిడిపి, బిజెపి,జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇది ఎలా ఉంటే ప్రకాష్ రావు పాలెం గ్రామంలో ఎంపీ పురందేశ్వరికి ఘన స్వాగతం లభించింది. కార్యక్రమం అధ్యంతం జయ జయ ధ్వనులతో గ్రామం మారుమోగిపోయింది. ప్రజలు ప్రజా ప్రతినిధులపై పూల వర్షం కురిపించారు. ఎంపీకి సాంప్రదాయ బద్ధమైన డప్పు వాయిద్యాలు, వివిధ రకాల కళారూపాలతో ఎంపీని సాదరంగా గ్రామంలో ఊరేగించారు.




## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము నందు సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.

సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారని అన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించుకొని, వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆనంద్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, ఏపిఎం,ఏపీవో, ఏవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులను సన్మానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:** నాణ్యతా ప్రమాణాలతో కూడిన అభివృద్ధి పనులకు సహకరించడంలో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగుల సేవలు అభినందనీయమని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం కిర్లంపూడి మండలం కిర్లంపూడి,జగపతినగరం,చిల్లంగి గ్రామాల్లో 2 కోట్ల 30లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు ఆధ్వర్యంలో పి ఆర్,డిఈ, ఉమశంకర్,ఎంపిడిఓ బావిశెట్టి హరికృష్ణ, మండల ఇంజనీరింగ్ అధికారులు నారాయణ, గంగాభవాని, టెక్నికల్ అసిస్టెంట్ జానకిరామ్ సిద్ధూ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వరలక్ష్మి, జగదీష్, జిలాని లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, తూము కుమార్, కుర్ల చినబాబు, ఆళ్ల శ్రీమన్నారాయణ,అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి.





-పల్లె పండుగ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 7:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల, తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం కిర్లంపూడి మండలం కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం, గెద్దనాపల్లి, వేలంక గ్రామాలలో సుమారు రెండు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జ్యోతుల నెహ్రూకు ఆయా గ్రామాల టిడిపి నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అభివృద్ధి జాడ మచ్చుకైనా కనిపించకుండా పోయిందని సంక్షేమం పేరుతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది మాసాల్లో జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 70 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో కనీసం 7 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన పాపానా పోలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిచ్చయం ఉందన్నారు. పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే ఎంతమందికి తల్లులు ఖాతల్లోకి డబ్బులు వేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జడ్పీటిసి తోట గాంధీ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు, ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు, టీడీపీ నాయకులు తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, ఆళ్ల నానాజీ,గెద్దనాపల్లి టీడీపీ నాయకులు సూరిశెట్టి వెంకటశివ, భీశెట్టి సూరిబాబు, వేలంక టీడీపీ నాయకులు గండే కాశీ,సర్పంచ్ రాయుడు స్వామి, గండే చినరాజు,నీలం శ్రీను, గంధం ఈశ్వరరావు,బొదిరెడ్ల సుబ్బారావు, పాఠంశెట్టి రవి,గొడే బాల, కంచుమర్తి రాఘవ, జ్యోతుల రాంబాబు, కంటా శ్రీను,తూము శ్రీరామమూర్తి, పి ఆర్, డిఈ, ఉమాశంకర్, ఎంపిడిఓ బావి శెట్టి హరికృష్ణ, ఎఈ లు నారాయణ,గంగాభవాని అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్వి నగర్ వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఏప్రిల్ 07:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్వి నగర్ పిహెచ్సి పరిధిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దినోత్సవం పురస్కరించుకొని ప్రజలందరూ ఆరోగ్యము పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని, పి. హెచ్.సి వైద్యాధికారినీ డాక్టర్ సౌమ్య అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలు, విద్యా సమాచారం, అలాగే సురక్షితమైన త్రాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పర్యావరణ పరిస్థితులు, వివక్షత నుండి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు వాటి కొరకై "ఆరోగ్యకరమైన ప్రారంభం మరియు ఆశాజనక భవిష్యత్తు" నినాదం నొక్కి చెబుతుందనీ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని ఆయుష్మాన్ క్లినిక్ లలో సచివాలయ కేంద్రాలలో ఓ. ఆర్. ఎస్. జింక్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని వాటిని ప్రజలు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.హెచ్.ఈఒ. జాన్సన్, ఏఎన్ఎంలు మంగ, విజయ, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు జరిమాన



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 7 :** హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, మరియు లక్ష రూపాయల జరిమానాను అనకాపల్లి, 10వ అదనపు జిల్లా కోర్టు విధించింది. అనకాపల్లి, క్రైమ్ నెం. 75/2018 యు/ఎస్, 307 ఐపీసీ (మార్చి 302 ఐపీసీ) కశింకోట పోలీస్ స్టేషన్, ఎస్.సి. నెం. 11/2019లో నమోదైన హత్య కేసులో నిందితుడు శర్వణ్ కుమార్ గణపతి పై తీర్పు వెలువడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కేసు వివరాలను తెలియజేశారు. 2018 జూన్ 8న నిందితుడు శర్వణ్ కుమార్ గణపతి, మృతుడు కన్నన్ మునిరాజు ఇద్దరూ కంటైనర్ లారీలో కశింకోట హైవే సమీపంలోని కాళీ ప్రసాద్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ భోజనం చేసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటల సమయంలో మునిరాజు, శర్వణ్ కుమార్ కు కితకితలు పెట్టగా, శర్వణ్ కుమార్ కింద పడిపోయాడు. ఈ ఘటనపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత లారీ డ్రైవర్లు వారిని విడిపించారు. అనంతరం, మునిరాజు పెట్రోల్ బంక్ సమీపంలోని గుట్టపై విశ్రమిస్తుండ గా, ఆవేశంతో శర్వణ్ కుమార్ అతనిపై కాంక్రీట్ రాయితో దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచాడు. తీవ్ర రక్తస్రావం కారణంగా మునిరాజును స్థానికులు ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించగా, జూన్ 9న మునిరాజు మరణించాడు. కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. అప్పటి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావు దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రం దాఖలు చేశారు. 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు వాదనల అనంతరం గౌరవ న్యాయమూర్తి నందనవనం శ్రీ విద్య నిందితుడికి జీవిత ఖైదు, కఠిన కారాగార శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాసరావు వాదనలు సమర్థించగా, కోర్టు తీర్పును ప్రకటించింది. జిల్లా ఎస్పీ అప్పటి దర్యాప్తు అధికారి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావుని, వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాసరావుని, కేసు విచారణలో భాగమైన పోలీసు సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో
# పోటీ పడుతూ దూసుకుపోవాలి



చట్టాల పై మహిళలకు అవగాహన అవసరం

డాక్టర్ కందుల నాగరాజు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**మహిళా రక్షణ చట్టాలపై మహిళలందరికీ పూర్తి అవగాహన అవసరమని విశాఖ దక్షిణ నియోజ కవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజుఅన్నారు. భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలోమహిళా రక్షణ చట్టాలపై , మహిళా హక్కులు, పథకాలు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భ్రూణ హత్యలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆడ, మగ సంతానం ఇద్దరిని సమానంగా చూ సినప్పుడే సమాజంలో మహిళల పట్ల చులకన భావన పోతుందన్నారు. ఆడ పిల్లలకు కుటుంబ కట్టుబాట్లు నేర్పించడం వల్ల వారిలో బెరుకు, భయం వంటివి వస్తాయన్నారు. బాలికల పట్ల సద్భావం ఏర్పడేలా పాఠశాల దశ నుంచే బాలు రకు వారి తల్లిదండ్రులు నేర్పించాలన్నా రు. అప్పుడే మహిళలపై అఘాయిత్యాలు కట్టడి అవుతాయని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, మహిళలు వాటిని విని యోగించుకుని సమాజంలో నిర్భయంగా తిర గాలన్నారు. మహిళా చట్టాలపై పూర్తి అవగా హన పెంచుకుని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ దూసుకుపోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల నివారణ, గర్భ స్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిరోధించ డం వంటి అనేక మహిళా రక్షణ చట్టాలపై అవగాహ న కల్పించారు. ఆడపిల్లలను రక్షించండి, చదివించండని అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోఅడ్మిన్ సెక్రటరీ నళిని, వెల్ఫేర్ సెక్రటరీ మధు, మహిళ పోలీస్ రాధ వి.ఆర్.ఓ సంతోషి,హెల్త్ సెక్రటరీ కుమారి, భీమ్ నగర్ అంగన్వాడీ సిబ్బంది ప్రవీణ్, పూతి వారి మాన్యం అంగన్వాడీ సిబ్బంది పార్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ డైరెక్టర్ పీఎం జన్మన్ పథకంపై సమీక్ష








చింతపల్లి మండలంలో

సమిధా సింగ్ పర్యటన

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 7:**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం జన్మన్ పథకం క్రియాశీలతను సమీక్షించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ డైరెక్టర్ సమిధా సింగ్ సోమవారం చింతపల్లి మండలంలో పర్యటించారు. చింతపల్లి ఎంపీడీవో యు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజంగి పంచాయతీలోని మ్యూజియం నిర్మాణ పనులను, లంబసింగి పంచాయతీలోని జల్లూరు మెట్ట, రాజుబంద గ్రామాలలో పీఎం జన్మన్ పథకంపై ఆమె విస్తృతంగా సమీక్ష చేపట్టారు. ముందుగా ఆమె తాజంగి మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్మాణ పనుల వేగం మరియు ప్రణాళికల అమలును అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జల్లూరు మెట్ట, రాజుబంద గ్రామాల్లో పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి, ప్రయోజనదారుల ఎంపిక ప్రక్రియపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లలో లబ్దిదారులతో మాట్లాడి వారి సంతృప్తి స్థాయి, ఎదురవుతున్న సమస్యలు గురించి వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా, పెదబరడ పంచాయతీ తెరపల్లి గ్రామంలోని కాఫీ తోటలను ఆమె పరిశీలించారు. ఈ తోటలు గిరిజన కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నాయని గుర్తించి, అవసరమైన సాంకేతికత మరియు మద్దతు అందించేందుకు మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఐటీడీఏ ఏపీఓలు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ ఇంజినీర్, జూనియర్ ఇంజినీర్‌లు పాల్గొన్నారు.

## దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ.





**గుమ్మ లక్ష్మీపురం 07, ఏప్రిల్ పెన్ పవర్.** దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ సంబంధిత వైద్య సిబ్బందితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దుడ్డుఖల్లు గ్రామ వీధుల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ప్రజలకు అన్నారు, అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.హెచ్ ఈ.ఓ :-సత్యరాజు, హెచ్.వి:- పెంటమ్మ, ఫార్మసిస్ట్ :- రంజిత్, మరియు స్టాఫ్ నర్స్ లు, ఎం.ఎల్.హెచ్ పి లు:- ప్రశాంత్, విజయ, రోషిని, ల్యాబ్ టెక్నీషియన్ :- రోజా, హెల్త్ అసిస్టెంట్:- గోవిందరావు, ఆశా వర్కర్లు, సిహెచ్డబ్ల్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాలో ఇప్పటికీ జమ కాకపోవడంతో
# ఉపాధి కూలీల ఆకలి కేకలు.



**గుమ్మలక్ష్మీపురం.కొమరాడ.ఏప్రిల్ 07: పెన్ పవర్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సంవత్సరానికి వంద రోజులు పని కలిపించాలనే లక్ష్యంతో కష్ట కాలంలో పనులేని సమయంలో పని కల్పిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లుగా. పని చేసి కూడా ఖాతాలో డబ్బులు ఇంకా జమ కాకపోవడం వలన ఉపాధి హామీ లబ్ధిదారులు అగమ్య గోచరంగా పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే గాజులుగూడ గ్రామం.కెమిసిల పంచాయతీ. కొమరాడ మండలంలో గత ఫిబ్రవరి నెల నుండి ఇప్పటికీ 90 రోజులు గడుస్తున్న ఉపాధి హామీ డబ్బులు మాత్రం ఖాతాలోకి జమ కాకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ డబ్బులు రాకపోవడంతో తమ బతుకుల్లో పండుగ వాతావరణం లేదని వాపోతున్నారు. చేతిలో చిల్లి గవ్వలేక వారి బతుకుల్లో పండుగ కలలేదని చెబుతున్నారు . కూటమి ప్రభుత్వం మాటల తప్ప చేతల్లో లేవని ఉపాధి హామీ కూలీలు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా యొక్క ఉపాధి హామీ నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నామని కూలీలు అన్నారు.

# కమలదళంలో కోల్డ్ వార్

**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** "రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం". ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది. ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.



శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్. బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

# సిటలో ఆగని డ్రగ్స్ దందా

**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12.5 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరెక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని, మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు సందీప్ శాండిల్య వివరించారు దేశంలోనే తొలిసారి డ్రగ్స్ విక్రయాలు, డబ్బుల పంపిణీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ రూపేష్ తెలిపారు. ఇండియాతో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారన్నారు. అయితే.. అమెరికా అధికారులకు చిక్కకుండా భారత్‌లోని అకౌంట్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులు ఇండియాకు డబ్బులు పంపి.. ఇక్కడి నుంచి నైజీరియాకి పేమెంట్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు



# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

**అదిలాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్?లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు. 'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను.

అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ %-% ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్ నమ్మకం కలిగించలేకపోతున్నారా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ రాజకీయ పార్టీకైనా కూడా అధినాయకులే ప్రాణ వాయువుగా ఉంటారు. గతంలో అయితే పార్టీ సిద్ధాంతాల మీద పార్టీలు నడిచేవి. ఆ తరువాత కాలం నుంచి నాయకుల ఆకర్షణే పార్టీకి పెట్టుబడిగా మారుతోంది. మరీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలలో ఇదే రకమైన తీరు ఉంది. గెలిస్తే అధినాయకుడిని చూపించే గెలవాలి. ఓడినా అలాగే జరుగుతుంది. ఏపీలో చూస్తే పార్టీలు అనే కంటే వ్యక్తుల మీదనే రాజకీయం సాగుతోంది. చంద్రబాబు కావాలా జగన్ కావాలా అన్న దాని మీదనే ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే వైసీపీలో జగన్ అత్యంత ఆకర్షణ కలిగిన నాయకుడు. ఆయనను చూసే జనాలు ఓట్లు వేస్తారు. ఆ సంగతి తెలిసిందే. అయితే 2014లో లేని సమస్యలు వైసీపీకి 2024లో రావడం జరుగుతోంది. ఆనాడూ పార్టీ ఓటమి పాలు అయింది. కానీ అప్పుడు నూటికి తొంబై శాతం పైగా నాయకులు పార్టీని వెన్నంటి ఉన్నారు. కానీ ఇపుడు చూస్తే అలా కాదు అత్యధికులు పార్టీ గేటు దాటేస్తున్నారు. ఇలా ఎందువల్ల అంటే దానికి కారణాలు ఎవరికి వారుగా చెప్పుకున్నా వైసీపీ ఎన్నడూ లేనంతగా ఘోరంగా ఓటమి పాలు కావడం అన్నది కళ్ళ ముందు ఉంది. గడచిన పది నెలల కాలంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు అయితే తీసుకోలేదు అని అంటున్నారు. ఇక జగన్ జనంలోకి రాకపోవడం కూడా అతి పెద్ద మైనస్ గా మారుతోంది. జగన్ గతంలో అంటే 2014లో అయితే ఓటమి వెంటనే ప్రజలలోకి వచ్చేశారు. పర్యటనలు చేస్తూ అటు నాయకులకూ ఇటు క్యాడర్ కి హుషార్ తెచ్చేవారు. కానీ ఈసారి మాత్రం అలా జరగడం లేదు. ఆయన ఏ వ్యూహం ప్రకారం అలా చేస్తున్నారో తెలియడం లేదు కానీ పార్టీ చూస్తే స్తబ్దుగా ఉంది. దాంతో ఈ పార్టీలో ఉండలేక నేతలు ఎవరికి వారు జారుకుంటున్నారు. వైసీపీకి జనాదరణ లేదు అన్న ఆలోచనతో కూడా కొందరు చేస్తున్నారు. జగన్ ఈ విధంగానే ఉంటారని ఆయన బయటకు రారు అని భావించి కూడా మరికొందరు చేస్తున్నట్లుగా ఉంది.
ఇక క్యాడర్ లీడర్ ఉత్సాహం లేకపోగా ఎందుకొచ్చిన ఇబ్బంది అని కూడా వైసీపీ శిబిరం నుంచి పక్కకు తప్పుకుంటున్నట్లుగా ఉంది. అయితే ఏ పార్టీ అయినా జనంలోకి వెళ్ళాలి. బలం చూపించుకోవాలి. అపుడే నాయకులు అయినా మరెవరు అయినా పార్టీలో కొనసాగుతారు. భారీ ఓటమి తరువాత వైసీపీ పరిస్థితి ఏమిటి అన్నది ఎవరికీ తెలియదు. జగన్ అయితే తాము మళ్ళీ 2029లో అధికారంలోకి వస్తామని నిబ్బరంగా ఉన్నారు. ఆయనకు ఉన్న నిబ్బరం క్యాడర్ కి లీడర్ కి లేదు. దానిని వారిలో నింపాలీ అంటే జగన్ బయటకు రావాలి. ఆయన జనంలోకి వెళ్తే వారి నుంచి వచ్చే ప్రజా స్పదనను నాయకులు గమనిస్తారు. అపుడే వారు పార్టీలో ఉండేందుకు మొగ్గు చూపిస్తారు. అలా కాకుండా మనకు బలం ఉంది అని అధినాయకత్వం అనుకున్నా అది నాయకులకు చెప్పినా వారు దానిని ఎంత మేరకు పట్టించుకుంటారు అన్నదే చర్చగా ఉంది. మరో వైపు చూస్తే వైసీపీలోని ఈ స్తబ్దతను చూసి ప్రత్యర్థి అయిన కూటమి పార్టీలు వారిని ఆకట్టుకుంటున్నాయి. నాలుగేళ్ళకు పైగా అధికారం చేతిలో ఉండడంతో వారిని తమ వైపు తిప్పుకుంటున్నాయి. ఈ తరహా వలసలకు అడ్డుకట్ట వేయాలంటే జగన్ జనంలోకి రావాలని అంటున్నారు. తాను ఎంచుకున్న ముహూర్తం నాడే వస్తామని ఆయన అనుకుంటే కనుక అప్పటికి పార్టీలో ఎంతమంది మిగులుతారు అన్నది కూడా చర్చగానే ఉంటుందని అంటున్నారు. ఏది ఏమైనా ఒక్కసారి వెనక్కి వెళ్ళి చూస్తే 2919లో ఓటమి చెందగానే టీడీపీ అధినేత చంద్రబాబు జనంలోకి వెళ్ళారు. అలా పార్టీని నిలబెట్టుకున్నారు. అదే తీరున వైసీపీ కూడా ప్రజల వద్దకే వెళ్ళాలి అని అంటున్నారు. జగన్ ఒక్కసారి ప్రజలలోకి వస్తే మొత్తం సీన్ మారుతుందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ అది జరగడమే ఆలస్యం అవుతోంది. ఇంతలో ఎవరికి వారు సర్దుకుంటున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు వైసీపీ హైకమాండ్ తగిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు రావాలని అంతా కోరుతున్నారు.

## ఒంటిమిట్టలో మంత్రుల బృందం పర్యటన

**కడప: పెన్ పవర్:** ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో సోమవారం ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్సీయూ భూములు

## ప్రభుత్వ తీరును తప్పు పట్టిన ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్: పెన్ పవర్:** కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రేవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్ , అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ , ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉండే యూనివర్సిటీని బుల్డోజర్లతో యుద్ధవాతావరణం నెలకొల్పారన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని... కానీ జీవవైవిధ్యాన్ని నాశనం చేసేలా ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్ లను పరిగణలోకి తీసుకుని , ఆ భూమిని యూనివర్సిటీ కు అప్పగించాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్వీన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గర్భవతిగా ఉన్న భార్యను . తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దంపతులు పొందుతున్న హఫీజ్ పెట్ లో నివాసం ఉంటున్నారు.

# పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు

**విజయవాడ: పెన్ పవర్:** ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# 75 మ్యాచ్‌లకు ఒకసారి ఆడతాడు.. స్టార్ ఆటగాడిని హేలీ తోకచుక్కతో పోల్చిన సంజయ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్ వెల్ ఐపీఎల్ లో తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. రెండో మ్యాచ్ లో బ్యాటింగ్ ఆడే అవకాశం రాకపోగా మూడో మ్యాచ్ లో ఒక సిక్స్, మూడు ఫోర్లతో పర్వాలేదనిపించాడు.

ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించక చాలా కాలమే అయింది. స్టార్ ఆటగాడిగా ప్రతి మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు కల్పించినా తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాడు. ఈ ఆసీస్ స్టార్ ఆటగాడి ప్రదర్శనను కామెంటేటర్, భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ దారుణంగా విమర్శించాడు. ప్రస్తుతం జరుగుతున్నా ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ ఇంకా తన ఆటను నిరూపించుకోలేదని చెప్పిన మంజ్రేకర్ అతని బ్యాటింగ్ ను 75 సంవత్సరాలకు ఒకసారి కనిపించే 'హాలీస్ కామెట్'తో పోల్చాడు.

"హేలీ తోకచుక్క సూర్యుని చుట్టూ తిరుగుతుంది. ప్రతి 75 సంవత్సరాలకు ఒకసారి భూమి నుండి కనిపిస్తుంది. అదేవిధంగా గ్లెన్ మ్యాక్స్ వెల్ 75 మ్యాచ్ ల్లో ఒక మంచి ఇన్నింగ్స్ మాత్రమే ఆడతాడు. హేలీ తోక చుక్క చివరిసారిగా 1986లో కనిపించింది. ఇది మళ్ళీ 2061లో కనిపిస్తుంది. బ్యాటింగ్‌లో మ్యాక్స్ వెల్ విషయంలో కూడా ఇదే పరిస్థితి. మ్యాక్స్ వెల్ క్రికెట్ లో హేలీ తోకచుక్క" అని మంజ్రేకర్ జియోహాట్‌స్టార్‌లో అన్నారు. పక్కనే ఉన్న నవజ్యోత్ సింగ్ సిద్ధూ.. మంజ్రేకర్‌తో విభేదించాడు. మాక్స్‌వెల్ ప్రతి 25 మ్యాచ్ లలో ఒకసారి రాణిస్తాడని చెప్పుకొచ్చాడు.

మ్యాక్స్ వెల్ ఇదే ప్రదర్శన కొనసాగితే అతను తుది జట్టులో చోటు సంపాదించుకోవడం కూడా కష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో బెంగళూరు తరపున అట్టర్ ఫ్లాప్ షో చేశాడు. మొత్తం 9 ఇన్నింగ్స్ ల్లో 52 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వీటిలో నాలుగు డకౌట్స్ ఉన్నాయి. స్టార్ ప్లేయర్ అని వరుస అవకాశాలు ఇస్తుంటే ఒక్క మ్యాచ్ లో కూడా ప్రభావం చూపించలేకపోయాడు. బ్యాటింగ్ ఇలా వచ్చి అలా వెళ్ళాడు. పట్టుమని పది బంతులు ఆడకుండా కనీసం రెండంకెల స్కోర్ చేయకుండానే పెవిలియన్ కు చేరుతున్నాడు. రూ. 11 కోట్ల భారీ ధరకు దక్కించుకున్న ఆర్సీబీ నిరాశ తప్పలేదు.

# చాలా రోజులు ఆ బాధ నుంచి బయటకు రాలేకపోయాను: మహమ్మద్ సిరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ అదరగొడుతున్నాడు. ప్రతి మ్యాచ్ లో వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న ఈ హైదరాబాదీ పేసర్.. నాలుగు మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల లిస్ట్ లో రెండో స్థానంలో ఉన్నాడు. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ తరపున అట్టర్ ఫ్లాప్ అయిన సిరాజ్.. ఈ సీజన్ లో మాత్రం దుమ్ములేపుతున్నాడు. ఆదివారం (ఏప్రిల్ 6) గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో నాలుగు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. సొంతగడ్డపై రైజర్స్ ఆటను ఆస్వాదించాలని ఆశించిన ఫ్యాన్స్‌ను మహ్మద్ సిరాజ్ (4/17) నిరాశకు గురి చేశాడు. గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్న సిరాజ్ లీగ్‌లో కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో విజృంభించిన వేళ రైజర్స్ హిట్టర్లంతా మరోసారి ఫ్లాపయ్యారు. సిరాజ్ విజృంభణతో ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను తప్పించడంపై పరోక్షంగా అసంతృప్తి వ్యాఖ్యలు చేశాడు. సిరాజ్ మాట్లాడుతూ.. " ఛాంపియన్స్ ట్రోఫీలో చోటు దక్కనందుకు నేను జీర్ణించుకోలేకపోయాను. కానీ ఆ తర్వాత నా బౌలింగ్, ఫిట్ నెస్ పై దృష్టి పెట్టాను. నా బలహీనతలను తెలుసుకొని నెట్స్ లో తీవ్రంగా శ్రమించాను. నేను ఇప్పుడు నా బౌలింగ్ ను ఆస్వాదిస్తున్నాను. భారత జట్టుకు ఎంపిక కాకపోయినా.. ఐపీఎల్ లో రాణించేందుకు సిద్ధంగా ఉన్నాను. ఆర్సీబీ జట్టు తరపున 7 ఏళ్ళ ఆడాను. ఆ జట్టుకు ప్రత్యర్థిగా ఆడడం ఎమోషనల్ కు గురి చేసింది. హైదరాబాద్ లో ఆడడం ఎల్లప్పుడూ ప్రత్యేకమే". అని సిరాజ్ అన్నాడు.

ఫిబ్రవరి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో సిరాజ్ స్థానం దక్కించుకోవడంలో విఫలమయ్యాడు. భారత సెలక్టర్లు ప్రకటించిన 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ పై వేటు పడింది. ఖచ్చితంగా ప్లేయింగ్ 11 లో ఉంటాడన్న సిరాజ్ కనీసం స్క్వాడ్ లో కూడా ఎంపిక చేయలేదు. సిరాజ్ ను పక్కన పెట్టడానికి కారణం లేకపోలేదు. భారత జట్టులో గత ఏడాది కాలంగా వరుస అవకాశాలు దక్కించుకున్నప్పటికీ తన అత్యున్నత ప్రదర్శన ఇవ్వలేకపోవడమే ఇందుకు కారణం అని తెలుస్తుంది. అనుభవం దృష్ట్యా సిరాజ్ ను ఎంపిక చేయాల్సిందని చాలా మంది తమ అభిప్రాయాన్ని తెలిపారు.

# ఇషాంత్‌కు దెబ్బ మీద దెబ్బ.. గుజరాత్ పేసర్‌కు భారీ జరిమానా విధించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో భాగంగా ఆదివారం (ఏప్రిల్ 6) సన్ రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచులో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న జీటీ పేసర్ ఇషాంత్ శర్మకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఈ మ్యాచులో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు ఇషాంత్ శర్మకు మ్యాచ్ ఫీజులో రూ.25 లక్షల జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మరో రెండు డీమెరిట్ పాయింట్లు వస్తే ఇషాంత్ శర్మపై ఒక మ్యాచ్ నిషేధం పడే అశకాశం ఉంది. ఇషాంత్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని బీసీసీఐ స్పష్టం చేసింది. దుస్తుల్ని కానీ, గ్రౌండ్ ఈక్విప్మెంట్ పట్ల కానీ అమర్యాదరకంగా ప్రవర్తిస్తే ఐపీఎల్ ప్రవర్తనా నియామావళిలోని 2.2 ప్రకారం లెవల్ 1 కింద ఫైన్ విధిస్తారు. లెవల్ 1 నేరాన్ని ఇషాంత్ శర్మ అంగీకరించడంతో.. మ్యాచ్ రెఫరీ నిర్ణయం ప్రకారం జరిమానా విధించినట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచులో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అతిథ్య ఎస్ఆర్?హెచ్?ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. అయితే.. గుజరాత్ మ్యాచ్ గెలిసినప్పటికీ జీటీ సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ చెత్త ప్రదర్శన చేశాడు. నాలుగు ఓవర్లు వేసిన ఇషాంత్ ఒక్క వికెట్ తీయకుండా 53 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచులో ఎస్ఆర్?హెచ్ మొత్తం 152 పరుగులు చేస్తే.. ఇందులో ఒక్క ఇషాంత్ శర్మనే 53 పరుగులు ఇవ్వడం గమనార్హం. తన బౌలింగ్?ను ఎస్ఆర్?హెచ్ చితకబాదటంతో ఇషాంత్ తీవ్ర అసహనానికి గురై గ్రౌండ్లో నిబంధనలు ఉల్లంఘించాడు. అప్పటికే పరుగులు ఎక్కువ ఇచ్చానని బాధలో ఉన్నా ఇషాంత్?కు.. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించడంతో బీసీసీఐ ఫైన్ వేసి మరో షాక్ ఇచ్చింది.

అనిఖా సురేంద్రన్ గ్రేస్ మరియు గాంభీర్యంతో వర్ధమాన తార



# అఖిల్ కోసం ఈ టైటిల్ సరైనదేనా?



ఏదైనా సినిమాకి టైటిల్ అత్యంత కీలకమైనది. టైటిల్ సగం జనాల్ని థియేటర్లకు లాగుతుంది. అది ఒక్కటీ కనెక్టయితే సగం సక్సెసైనట్టే. కానీ కొన్నిసార్లు టైటిల్ అనుకున్న విధంగా కుదరకపోతే దర్శకనిర్మాతలు మల్లగుల్లాలు పడాల్సి ఉంటుంది. అఖిల్ తదుపరి సినిమా టైటిల్ విషయంలో అలాంటి చిక్కులేవీ లేవు. దర్శకనిర్మాతలు చాలా పకడ్బందీగా ఎంపిక చేసారని తెలుస్తోంది. అక్కినేని అఖిల్ నటిస్తున్న తదుపరి చిత్రానికి – లెనిన్– అనే టైటిల్ వినిపిస్తోంది. అయితే దీనిని చిత్రబృందం ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అంతేకాదు.. అఖిల్ సినిమాలో టైటిల్ సాంగ్ ని కూడా చిత్రబృందం తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఈ పాట చిత్రీకరణ కోసం హైదరాబాద్ లో సెట్స్ కూడా వేస్తున్నారు. అంటే ఇప్పటికే టైటిల్ ఫిక్సయి ఉంది. దానిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అఖిల్ ఈ పాటలో సరికొత్త మాస్ స్టెప్పులతో అదరగొడతాడని, మునుపెన్నడూ చూడని కొత్త యాంగిల్ అతడిలో కనిపిస్తుందని చెబుతున్నారు. అక్కినేని అఖిల్ నటించిన సినిమాల టైటిల్స్ ని పరిశీలిస్తే... అఖిల్, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ .. ఇవన్నీ క్లాసీ టైటిల్స్. తదుపరి – లెనిన్ – ని నిర్మాతలు అధికారికంగా ఫిక్సయితే ఇది కూడా ఇదే జాబితాలో చేరే అవకాశం ఉంది. నిజానికి లెనిన్ అనేది పవర్ ఫుల్ టైటిల్. చరిత్రలో – లెనిన్– అనే పేరుకు చాలా గొప్ప ప్రధాన్యత ఉంది. లెనిన్ అంటే కమ్యూనిజం, మార్క్సిజానికి సింబాలిక్. అందువల్ల ఈ టైటిల్ ఎంపిక ఆసక్తి రేకెత్తించేదే. కానీ అది కథకు లింకప్ అయి ఉండాలి.

ఈ చిత్రానికి మురళీ కిషోర్ అబ్బూరి (నందు) దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా పూర్తవుతోంది. అఖిల్ పై ఈ సీన్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. అలాగే అఖిల్ పాత్ర గురించి అందిన లీకుల ప్రకారం.. అతడు చిత్తూరు యాసలో మాట్లాడతారని తెలిసింది. సీమ యాసతో పాటు, తిరుపతి లోకల్ కుర్రాడిలా అతడు మాట్లాడతాడట. శ్రీలీల ఇందులో కథానాయికగా నటించనుందని తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా దసరా బరిలో ఈ సినిమాని రిలీజ్ చేస్తారని కూడా టాక్ వినిపిస్తోంది.



సాక్షి మాలిక్ స్టైల్ మరియు గాంభీర్యం యొక్క పరిపూర్ణ సమ్మేళనం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com